జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 30 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 295 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రం స్టే

**కొత్తకమిటీతో ఆరావాళిపై అధ్యయనానికి ఆదేశం**

న్యూఢిల్లీ,డిసెంబర్29(ప్రజాజ్యోతి): ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ సందర్భంగా కీలక నిర్ణయం ప్రకటించింది. గతంలో

మిగతా1 2లో..

## ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీం జోక్యం

**కుల్దీప్ సింగ్ సెంగార్‌కు బెయిల్ రద్దు చేస్తూ ఉత్తర్వులు**

న్యూఢిల్లీ,డిసెంబర్29(ప్రజాజ్యోతి): ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీమ్ ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో దేశవ్యాప్తంగా

మిగతా 2లో..

# జలద్రోహం మీదే

## పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

**పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్లక్ష్యం**

**డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు**

**పైగా 90శాతం పనులు పూర్తయ్యాయనే దుష్ప్రచారం**

**సాగునీటి జలాలపై చర్చలో మండిపడ్డ మంత్రి ఉత్తమ్**





హైదరాబాద్,డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి

మిగతా 2లో..

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

- హాజరైన సీఎం రేవంత్, విపక్షనేత కేసీఆర్
- కేసీఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సీఎం వాకబు
- కేసీఆర్‌ను కలిసి పలకరించిన మంత్రులు
- కేసీఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు
- అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు
- కేసీఆర్ ఎందుకు వెళ్లారో ఆయననే అడగండి
- అసెంబ్లీ లాబీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి

మిగతా 2లో..

# ఉద్యోగులకు పీఆర్సీ ఏమయ్యింది

**రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా దక్కడం లేదు**

**అసెంబ్లీ వేదికగా హరీష్ రావు విమర్శలు**

**తనుగుల చెక్ డ్యామ్ పేల్చేశారు**

**అసెంబ్లీలో కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై దుమారం**



## కనీసం 15రోజులు అసెంబ్లీ సమావేశాలు జరపండి

**బీఏసీ సమావేశంలో హరీష్ రావు డిమాండ్**

హైదరాబాద్, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాల నిర్వహణపై స్పష్టతనిచ్చేందుకు నిర్వహించిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం

మిగతా 2లో..

హైదరాబాద్,డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇయ్యాల్సిన పీఆర్సీ గానీ, డీలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కుసంబంధించిన ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టలేదని హరీష్ అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రం ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని హరీష్ అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య బాగాలేక ఎంతో మంది చనిపోయారని మాజీ మంత్రి గుర్తు చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇప్పించమని కోర్టుకు వెళ్లినా ఈ సర్కారారు వారిపట్ల కనికరం చూపించలేదన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి రథ చక్రాల్లాంటివారు,

మిగతా 2లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో

# డోర్స్ క్లోజ్

- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ
- అందుకు ఎంపిటిసి, జడ్పిటిసిలపై వెనుకడుగు
- తెలంగాణ తెచ్చిన నేతగా కేసీఆర్‌ను గౌరవించాలి
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్
- డబ్బుల కోసమే జీహెచ్ఎంసీ డీలిమిటేషన్
- అడ్డగోలుగా విభజించి పడేశారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ





హైదరాబాద్, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు. పాలమూరు-రంగారెడ్డి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రంధ్రాన్వేషణ వల్ల రాష్ట్రానికే నష్టమని కేటీఆర్ అన్నారు.

మిగతా 12లో..



## ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో బీఆర్ఎస్

**గట్టిగా తిప్పి కొట్టాలన్న సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్,డిసెంబర్29(ప్రజాజ్యోతి): భారత రాష్ట్ర సమితి తన ఉనికిని కాపాడుకునే పనిలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రులతో సీఎం భేటీ సందర్భంగా సభలో ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు మంత్రులు సమాయత్తం కావాలన్నారు. జిల్లాల వారీగా

## సైబర్ కేసుతో కోటి 95 లక్షల 75 వేల లూటీ

**మహిళ ఫిర్యాదుతో ఇద్దరు కేటుగాళ్ల అరెస్ట్**

**అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక**



హైదరాబాద్,డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): సైబర్ మోసాలపై పోలీసులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నా, తరచూ హెచ్చరికలు చేస్తున్నా... ఎక్కడో ఒక చోట అమాయకులు సైబర్ కేటుగాళ్ల బారిన పడుతునే ఉన్నారు. తాజాగా ఓ బాధితురాలకి సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించి భారీగా నగదు దోచుకున్నారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఓ బాధితురాలని డిజిటల్ అరెస్ట్ పేరుతో కోటి 95 లక్షల 75 వేల రూపాయల మోసం చేశారు. ఈ

మిగతా 12లో..

## అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌ల యత్నం

**అడ్డుకుని తరలించిన పోలీసులు**

హైదరాబాద్, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన మాజీ సర్పంచ్‌లను పోలీసులు అడ్డుకున్నారు. అయితే, తమ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో అసెంబ్లీ వైపు కదులుతున్న వారిని గన్‌పార్క్ దగ్గర పోలీసులు అరెస్ట్ చేశారు. పలువురు మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకుని అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్‌కు

మిగతా 12లో..

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

**గార్లకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం**

మహబూబాబాద్, డిసెంబర్29(ప్రజాజ్యోతి) :అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఘాట్‌రోడ్డులో జరిగిన కారు ప్రమాదంలోఇద్దరు యువతులు దుర్మరణం చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పులఖండం మేఘనారాణి

మిగతా 12లో..

# సనాతన హిందూ ధర్మపరిరక్షణ

**దారితప్పిన వాళ్లకు అఖండ-2 కనువిప్పు కావాలి**

**బోయపాటితో కలసి మూవీని వీక్షించిన బండి సంజయ్**



హైదరాబాద్,డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): ప్రతి ఒక్క హిందువుతోపాటు ప్రతీ భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ -2 అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ధర్మాన్ని దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ దేశాన్ని పాలిస్తున్నారు కాబట్టే కరోనా వంటి మహమ్మారికి విరుగుడుగా వ్యాక్సిన్‌ను కనుగొని ప్రపంచానికి అందించగలిగామని తెలిపారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనుతో కలిసి 'అఖండ 2 -తాండవం' సినిమాను బండి సంజయ్ సోమవారం వీక్షించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాశ్, అధికార ప్రతినిధి జె.సంగప్ప, జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్‌తో సహా పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు బండి సంజయ్‌తో కలిసి ఈ సినిమాను చూశారు. అనంతరం బోయపాటితో కలిసి బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు. 'అఖండ- 2

మిగతా 2లో..

# సంపాదకీయం

## కెసిఆర్ మాటలకు చింతకాయలు రాలేనా ?

మాటలకు చింతకాయలు రాలుతాయా అంటే..రాలుతయానే అంటారు మాజీ సిఎం కెసిఆర్. ఎందుకంటే ఆయన మాటలతోనే పదేళ్లపాటు ఓట్లు రాల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రయోగానికి సిద్ధం అవుతు న్నారు. రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగం లోకి దిగబోతున్నట్టు ప్రకటించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇంతకాలం విపక్షనేతగా ఆయన విఫలం అయ్యారు. తోలు తీయడానికి ముందు గత 9 ఏళ్ల పాపాల గురించి ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పివుంటే హుందాగా ఉండేది. ధరణి,ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అక్రమాలు, ఇ- కార్ రేసింగ్ తదిరఅ వినతి కేసులు చాలానే ఉన్నాయి. వీటికి సమాధానం చెప్పడం లేదు. పైగా కెసిఆర్ కొడుకు లొట్టపీసు కేసులని బెదిరింపులకు దిగారు. ఏతావాతా రాజకీయ నేతల భాష జుగప్సాకరంగా మారింది. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కేవలం రాజకీయంగా మళ్లీ పట్టు సాధించేందుకే తప్ప మరోటి కాదు. మళ్లీ నీళ్లు,నిధులు, నియామకాలు అంటూ నినదిస్తానని ప్రకటించినట్లు సమాచారం. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్ల తరవాత ఇంకా తెలంగాణ సెంటిమెంట్‌తో ఆడుకునే వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలి. తెలంగాణపై బీఆర్ఎస్‌కు మాత్రమే పెటెంట్ ఉన్నట్లుగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. తమ హయాంలో పదేళ్ల మోసాలపై మాత్రం మాట్లాడడం లేదు. ఇదంతా కేవలం రాజకీయ డ్రామా అని మాత్రం ప్రజలకు కూడా తెలుసు. వరుస ఓటములతో బిఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. కంటోన్మెంట్,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓటమితో పాటు, పంచాయితీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యం చాటింది. దీంతో ఇక కెటిఆర్‌తో లాభం లేదనుకున్నాడేమో ..కెసిఆర్ స్వయంగా రంగంలోకి దిగుతానని ప్రకటించారు. గతకొంతకాలంగా బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు ఇదే ప్రకటిస్తూ వస్తున్నారు. మరోవైపు కూతురు కవిత జనంజాగృతి బాటతో బిఆర్ఎస్ నాటి పాలనా వైఫల్యాలను తూర్పారాబడుతున్నారు. ఆనాడు జరిగిన తప్పిదాలకు క్షమాపణలు కోరుతున్నారు. అభివృద్ధి, బంగారు తెలంగాణ పేరుతో జరిగిన ప్రచారమంతా డొల్ల అని ఆమె కళ్లముందే కనిపిస్తుంటే.. వలపోస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార కోల్పోయాక జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం, సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించడంతో సిఎం రేవంత్ రెడ్డి రెట్టించిన ఉత్సాహంతో కెసిఆర్‌పై విరుచుకు పడుతున్నారు. అసెంబ్లీకి రా తేల్చుకుందామని, చర్చిద్దామని సవాళ్లు విసరుతున్నారు. ఇప్పుడు కూడా మౌనంగా ఉంటే బాగండ దనో ఏమో కెసిఆర్ ..పై అంటూ సవాళ్లు విసిరారు. అందుకే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. చంద్రబాబుతో కుమ్మక్కయి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ వాదన మొదలు పెట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా అవసరం వచ్చినప్పుడల్లా చంద్రబాబు బూచి చూపడం కెసిఆర్‌కు అలవాటుగా మారింది. 2018లో చంద్రబాబును బూచిగా చూపించి బొడ్లో కత్తిపెటుటుకుని తిరుగుతున్నాడని ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రచారం ఫలించి రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో అది పనిచేయలేదు. దీంతో ఇప్పుడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పల్లవితో సభలు పెట్టేందుకు సిద్ధం అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి అయినందున ఆయన తన సొంత జిల్లాకు అన్యాయం చేసుకుంటారని ఎవ్వరు కూడా అనుకోరు. చంద్రబాబుతో కుమ్మక్కు అవుతారనడానికి ఆధారాలు లేవు. ఏ రాజకీయ నాయకుడైనా సొంత ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేస్తారని అనుకోవడానికి లేదు. అందులోనూ కెసిఆర్‌ను ఇక అధికారంలోకి రానివ్వనని శపథం కూడా చేశారు. పాలమూరు రంగారెడ్డిపై చర్చకు సిద్దమని సవాల్ విసిరారు. అందుకేనేమో కెసిఆర్ కూడా ప్రస్తుతానికి ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు. నీటి అంశాలపై ప్రజలు వెంటన స్పందిస్తారి అనుకుని ఉంటారు. ప్రజల్లో సెంటిమెంటును రగిలించడానికి ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు పెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్టుగా కనిపిస్తోంది. ఉంది. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడానికి ఫ్యూచర్ సిటీలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైజింగ్ సమ్మిట్ నిర్వహించడాన్ని ఎగతాళి చేసారు. నిజానికి తాను ద్వేషించే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకనే రెండేళ్లుగా ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. అసెంబ్లీకి కూడా రాకుండా పోయారు. తన దృష్టిలో అల్పుడైన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కెసిఆర్ సహా బిఆర్ఎస్ శ్రేణులకు ఇప్పటికీ మింగుడు పడడం లేదు. దీనికితోడు సొంతంగా వ్యూహాలతో కాంగ్రెస్‌కు బలం చేకూరుస్తున్నారు. రాజకీయంగా తాను చేసిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి కెసిఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు.పొరపాట్లను గుర్తించి సరిదిద్దుకుంటారని అనుకుంటే అలా జరగడం లేదు. అందుకే ప్రజలను మోసం చేసి రేవంత్‌రెడ్డి అధికారం లోకి వచ్చారని ప్రచారం చేస్తున్నారు. ఉద్యమ సమయంలో ప్రజల్లో ఉండే భావోద్వేగాలు ఎల్లకాలం ఉంటాయని ఇంకా కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే కృష్ణాజలాల పేరుతో రాజకీయానికి పావులు కదుపుతున్నారు. రాజకీయాల్లో అతిశయంతో పనిచేస్తే ఓటమి తప్పదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులుగా విస్మరించారు. ఇప్పుడు ప్రజలకోసం అని బయలుదేరితే ప్రజలు నమ్ముతారని అనుకోవడం కెసిఆర్ మూర్ఖత్వమే అవుతుంది.

# సనాతన హిందూ ధర్మపరిరక్షణ

మొదటిపేజీ తరువాయి..

సినిమా చూడటం చాలా సంతోషంగా ఉంది. సంచలనాలకు మారుపేరు బోయపాటి శ్రీను. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నారు. పరమేశ్వరుడు ఆవహించడంతో ఈ సినిమా చేసినట్లు ఉన్నారు. కమర్షియల్ హంగులకు అద్భుతమైన సందేశాన్ని ఇస్తూ తీసిన సినిమా. సనాతన ధర్మం



గురించి సినిమా చేయాలంటే చాలా ధైర్యం ఉండాలి. ఈ దేశంపైన, సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులు జరుగుతున్నా తట్టుకుని నిలబడిదంటే... దానికి కారణం మనం నమ్ముకున్న సనాతన ధర్మమే. ఆ నిరంతర చరిత్రను అద్భుతంగా చూపించిన సినిమా అఖండ- 2. దేశ సరిహద్దులను సైనికులు రక్షిస్తే... ధర్మాన్ని సమాజం రక్షించుకోవాలి. అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం కూడా తప్పే. అన్యాయాన్ని ఎదురించి సమాజాన్ని రక్షించేవారే గొప్ప. సనాతన ధర్మం గొప్పతనం వినడం కంటే అఖండ -2 తాండవం సినిమా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై, భారతీయుడుపై ఉంది. మిగిలిన ఈ జీవితాన్ని ధర్మం, దేశం కోసం అర్పించాలని అఖండ-2 చెబుతోంది' అని బండి సంజయ్ ప్రశంసించారు. 'భారత్ ఎప్పటికీ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశం. కోవిడ్ తరుణంలో ప్రపంచమంతా దిక్కులు చూస్తుంటే.... సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ఈ దేశాన్ని పాలిస్తున్న సందర్భంలో కోవిడ్ వస్తే.. ఏ విధంగా ఎదుర్కొన్నారో, ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన దృశ్యాలను మనం కళ్లారా చూశాం. అంతటి యోధుడు నరేంద్రుడు భారత్‌ను పరిపాలిస్తున్నారు కాబట్టే వ్యాక్సిన్‌ను అందించగలిగాం. సైంటిస్టులను ప్రోత్సహించాం. కరోనా వ్యాక్సిన్ అందించిన భారత్ బయోటెక్ హైదరాబాద్‌లో ఉంది. ప్రధాని మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి వ్యాక్సిన్‌ను పరీక్షించారు' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. 'అఖండ -2 తాండవం సినిమాను ప్రతి హిందువు, భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా అన్నారు. 'సనాతన ధర్మాన్ని కాపాడేలా మరిన్ని సినిమాలు రావాలని బండి సంజయ్ సూచించారు.

# జలద్రోహం మీదే

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారని ఉత్తమ్ ఆరోపించారు. పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే, బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే. ఇది 90 శాతం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకని ప్రశ్నించారు.

ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారన్ని ÷ర్ అయ్యారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్దాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిడ్డారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్ట్స్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తానని ప్రశ్నించారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని.. కృష్ణా బేసిన్‌పై అసెంబ్లీలో ప్రెజెంటేషన్‌కు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణం పనులకు డెడ్‌లైన్ పెట్టామని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ నేతల చేతకాని తనాన్ని తమపై రుద్దవద్దని హితవు పలికారు. వారు ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సాగునీటి జలాలపై డీపీఆర్‌ను కేంద్రానికి పంపడానికి ఏడేళ్ల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. డీపీఆర్ పంపే సమయానికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు..అన్యాయం చేస్తున్నామంటూ బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి ఆర్ తిరుపతి అసెంబ్లీ కార్యదర్శి హోదాలో శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ క్యాడర్ అధికారులే ఈ బాధ్యత నిర్వర్తించేవారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ నుంచి ఎందుకు వెళ్లిపోయారో తెలీదని.. ఈ ప్రశ్న ఆయననే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులకు సీఎం ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నుంచి కేసీఆర్ వెళ్లిపోవడంపై ముఖ్యమంత్రిని జర్నలిస్టులు ప్రశ్నించారు. అలాగే ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో ఏం మాట్లాడారని వారు అడిగారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. కేసీఆర్, తాను మాట్లాడుకున్నది మీకెందుకు చెబుతామని చమత్కరిస్తూ సమాధానం ఇచ్చారు.అంతేకాకుండా అసెంబ్లీకి వచ్చిన వెంటనే కేవలం 5 నిమిషాల్లోనే కేసీఆర్ ఎందుకు వెళ్లిపోయారో ఆయన్నే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఇక.. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, ప్రభుత్వ విప్‌లతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అసెంబ్లీలో తమ స్ట్రాటజీపై నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేయనున్నారు. మరికాసేపట్లో బీఏసీ సమావేశం జరుగనుంది. అసెంబ్లీ పనిదినాలను బీఏసీ ఖరారు చేయనుంది.



# ఉద్యోగులకు పీఆర్సీ ఏమయ్యింది



వారు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగే అవకాశముంటుందని హరీష్ అన్నారు. కానీ.. ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వాళ్లకు రావలిసిన బెనిఫిట్స్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. ఇవాళ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగుకలకు పీఆర్సీ ఇవ్వలేదు. గతంలో కేసీఆర్ హయాంలో ఒకసారి 39, మరోసారి 43 శాతం పీఆర్సీ ఇచ్చిన విషయాన్ని హరీష్‌రావు అసెంబ్లీ వేదికగా గుర్తుచేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ఈహెచ్ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)ను కూడా అమలు చేయాలని, ఉద్యోగులకు జీపీఎఫ్ తదితర బకాయిలన్నీ కూడా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన అన్నారు. అంతేకాక, ఇవాళ రిటైరయిన ఉద్యోగులు తమకు రావలిసిన బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డబ్బులు లేక సరైన వైద్యం అందక దాదాపు 39 మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో సుమారు 15వేల మంది ఉద్యోగులు రిటైరైతే వారందరికీ అందాల్సిన బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టకుండా ఇచ్చామని హరీష్ తెలిపారు. అదేవిధంగా సీపీఎస్ పెన్షన్ స్కీమ్‌ను ఓపీఎస్‌గా మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చిందని, అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని, ఎప్పటిలోగా ఓల్డ్‌పెన్షన్ స్కీమును అమలు చేస్తారో చెప్పాలని హరీష్ అడిగారు. గత రెండేళ్లుగా సీపీఎస్ కింద రాష్ట్రప్రభుత్వం కట్టాల్సిన కాంట్రీబ్యూషన్ డబ్బులు కూడా కట్టకుండా వాటిని దారి మళ్లిస్తున్నారని, సీపీఎస్ కట్టకుండా, ఓపీఎస్ అమలు చేయకపోవడంతో రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దయచేసి సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కట్టమని, ఓపీఎస్‌ను త్వరగా అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీష్ అన్నారు. హుజూరాబాద్‌లో పెద్ద ఆయకట్టు కొట్టుకుపోయిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. రిపేర్ చేస్తే దాదాపు ఏడు వేల ఎకరాలకు నీళ్లు అందుతాయని పేర్కొన్నారు. వెంటనే ఆ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు.అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా నిర్వహించిన ప్రశ్నోత్తరాల సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలోని తనుగుల చెక్‌డ్యామ్‌ను బాంబు పెట్టి పేల్చివేశారని తెలిపారు. మేడిగడ్డ మాదిరిగానే చెక్‌డ్యామ్‌ను బాంబు పెట్టి పేల్చేశారని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి మాట్లాడుతుంటే ఆయన ప్రసంగానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్డుపడ్డారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ అవకాశం కల్పించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో తీవ్ర దుమారం రేపాయి. మేడిగడ్డ ప్రాజెక్ట్ మాదిరిగానే తనుగుల చెక్ డ్యాంను బాంబులు పెట్టి పేల్చేశారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఈ విమర్శతో అసెంబ్లీలో అలజడి రేగింది. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బాంబులు పెట్టి పేల్చారని ఆరోపణలు చేయడం ఏమిటంటూ కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. రికార్డుల నుంచి ఆ పదాలు తొలగించాలంటూ స్పీకర్‌ను కాంగ్రెస్ సభ్యుడు నాగరాజు కోరారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. 2023 ఏడాది చివర్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. దీనికి కొన్ని నెలల ముందు లక్షల కోట్ల రూపాయిలు ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ రిజర్వాయర్‌లోని పలు పిల్లర్లు కుంగాయి. ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రూ.లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్ట్ నిర్మాణంలో లోపానికి కారణం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. అంతేకాకుండా తాము అధికారంలోకి వస్తే.. దీనిపై న్యాయ విచారణ చేపడతామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేసింది. దాదాపు రెండేళ్ల పాటు విచారించిన ఈ కమిషన్.. తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. అయితే మేడిగడ్డ పిల్లర్లు కృంగడానికి బాంబుతో పేల్చడమే కారణమంటూ బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. ఈ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది.

## కనీసం 15రోజులు అసెంబ్లీ సమావేశాలు జరపండి

మొదటిపేజీ తరువాయి..

ముగిసింది. ఈ సమావేశంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని, సభ నిర్వహణ తీరుపై పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం సభను ఎక్కువ రోజులు నిర్వహించాలని ఆయన గట్టిగా పట్టుబట్టారు.బీఏసీ సమావేశం అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని, అందుకే అసెంబ్లీని కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. కేవలం వారం రోజుల్లో ప్రజా సమస్యలన్నింటిపై చర్చించడం సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం కేవలం మూడు లేదా నాలుగు రోజులతో సభను ముగించే ప్రయత్నం చేయకూడదని ఆయన స్పష్టం చేశారు.ప్రతిపక్షాల డిమాండ్లపై ప్రభుత్వం స్పందిస్తూ.. ప్రస్తుతం ఒక వారం పాటు సమావేశాలను నిర్వహించేందుకు అంగీకరించింది. అయితే, ఆ తర్వాత పరిస్థితులను బట్టి సమావేశాలను మరిన్ని రోజులు పొడిగించే అంశంపై మరోసారి బీఏసీ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు హరీష్ రావు వెల్లడించారు. దీనివల్ల సభ ఎన్ని రోజులు జరుగుతుందనే దానిపై ఇంకా పూర్తిస్థాయి స్పష్టత రావాల్సి ఉంది. నదీ జలాల అంశంపై సభలో ఇప్పటికే రాజకీయం వేడెక్కింది. ప్రభుత్వం ఈ అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చేందుకు సిద్ధమవుతుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా తాము కూడా పీపీటీ ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని బీఏసీ సమావేశంలో కోరింది. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని, ప్రాజెక్టుల వివరాలను ప్రజలకు వివరించేందుకు తమకు కూడా సమాన అవకాశం ఇవ్వాలని హరీష్ రావు కోరారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే బీఏసీలో జరిగిన ఈ చర్చలు చూస్తుంటే, రాబోయే రోజుల్లో సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరేలా కనిపిస్తోంది.

## ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రం స్టే

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకుంది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది. గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటో కేసులో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100 మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరంగా పలు రాష్ట్రాలకు రక్షణ కవచంగా ఉన్న ఆరావళి పర్వతాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనానికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త నిర్వచనం జాతీయస్థాయిలో దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. గత నెల తాను ఇచ్చిన ఆదేశాలను సోమవారం నిలిపివేసింది. 'కోర్టు ఆదేశాలు, కమిటీ సిఫార్సులు నిలిపివేయడం అవసరమని మేం భావిస్తున్నాం. కొత్త కమిటీ ఏర్పాటయ్యేవరకు ఈ స్టే అమల్లో ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. కొత్త నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది.దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. ఇక్కడ అక్రమంగా పొందిన అనుమతులతో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతోందని ఎప్పటినుంచో ఆందోళన ఉంది. ఇలాంటి సమయంలో 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలంటూ కేంద్రం కొత్త నిర్వచనం చెప్పింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించింది. దీనివల్ల హరియాణా, రాజస్థాన్, గుజరాత్, దిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరావళి పర్వత శ్రేణులు ఉన్న రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. విచారణ సందర్భంగా తాత్కాలిక దరఖాస్తుదారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్వతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పునకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది. ఈ కేసును జనవరి 21న వివరణాత్మకంగా విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

## ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీం జోక్యం

మొదటిపేజీ తరువాయి..

సంచలనం సృష్టించిన ఈ అత్యాచార కేసులో.. బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ఇద్దరు న్యాయవాదులు సుప్రీం కోర్టులో దాఖలు చేశారు. మరోవైపు ఇదే విషయమై.. సీబీఐ కూడా సర్వోన్న న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్లు వేసింది. కుల్దీప్ బయటకు వస్తే కేసుపై ప్రభావం పడే అవకాశముందని సీబీఐ పేర్కొంది.ఈ వ్యాజ్యంపై సీజేఐ సూర్యకాంత్, న్యాయమూర్తులు జేకే.మహేశ్వరి, జస్టిస్ అగస్టీన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం.. సోమవారం విచారణ చేపట్టింది. బాధితురాలి భద్రతకు సంబంధించిన అంశాలతో సీబీఐ ప్రస్తావించిన అంశాలను ధర్మాసనం పరిశీలించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను నిలిపివేయడంతో పాటు నిందితుడు కుల్దీప్ సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. బెయిల్ రద్దు పిటిషన్‌పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సెంగార్‌ను ఆదేశించింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో 2017లో 17ఏళ్ల ఓ బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, నాటి బీజేపీ నేత కుల్దీప్ సెంగార్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా తేలాడు. అయితే.. ఈ కేసు విచారణలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. 2018లో ఈ కేసును సీబీఐ విచారణ చేపట్టింది. ఆ తర్వాత యూపీ ట్రయల్ కోర్టు, ఢిల్లీ కోర్టులకు మారింది. 2019 డిసెంబర్‌లో కుల్దీప్ దోషిగా తేలడంతో అతనిపై జీవితఖైదు విధించింది న్యాయస్థానం. అయితే.. తాజాగా ఈ కేసులో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. సెంగార్‌కు పోక్సో చట్టం వర్తించదని.. ఢిల్లీ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.



# సింగరేణి గురించి మాట్లాడే అర్హత హరీశ్ రావుకు లేదు

• సింగరేణి నిధులను ఇష్టారాజ్యంగా వినియోగించి, సంస్థపై సుమారు 30 వేల కోట్ల బకాయిలు మోపారు
• సింగరేణికి కొత్త బొగ్గు బావులు రాకుండా కుట్రలు చేసి, సంస్థ అస్తిత్వాన్నే దెబ్బతీశారు • ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్

**మంచిర్యాల, 29, డిసెంబర్ (ప్రజా జ్యోతి) :** సింగరేణి గురించి మాట్లాడే అరత హరీశ్ రావుకు లేదని, వారి ప్రభుత్వ హాయం లోనే సింగరేణి నిధులను ఇష్టారాజ్యంగా వినియోగించి, సంస్థపై సుమారు 30 వేల కోట్ల బకాయిలు మోపారని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థపై హరీశ్ రావు మాట్లాడే నైతిక అరతే లేదని తీవ్రంగా విమర్శించారు. మీ పదేళ్ల పాలనలోనే పార్లమెంట్‌లో మీ పార్టీ ఎంపీలు సింగరేణిని ప్రైవేటీ కరించే కుట్రకు మద్దతుగా బిల్లుకు ఆమోదం తెలిపిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిందే అన్నారు. మీరు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో సింగరేణి నిధులను ఇష్టారాజ్యంగా వినియోగించి, సంస్థపై సుమారు 30 వేల కోట్ల బకాయిలు మోపారని, అంతేకాదు, సింగరేణి సొమ్మును సిద్దిపేటకు తరలించి, ఆ నిధులతో అక్కడ స్టేడియంను నిర్మించిన విషయాన్ని కార్మికులు, ప్రజలు మరువలేదన్నారు. ఇలాంటి నేపథ్యంతో ఇప్పుడు సింగరేణి మీద, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడితే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. మీ పాలనలోనే మెడికల్ కాలేజీకి 500 కోట్లను కేటాయించినప్పటికీ, కార్మికుల పిల్లలకు కనీస స్థాయిలో మెడికల్ సీట్లు సక్రమంగా కేటాయించలేకపోయిన ఘోర వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని కార్మికులు భావిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంతారెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత కార్మికులకు 1 కోటి ప్రమాద బీమా కల్పించినది వాస్తవం కాదా? ఎన్నడూ లేనివిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5 వేలకు పెంపు, ఈ ఏడాది బోనస్‌ను 5,500 లకు పెంచినది నిజం కాదా? అలాగే సింగరేణి నియామకాల్లో 35 నుంచి 40 సంవత్సరాల వయో పరిమితి పెంపు, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేక బోనస్, బీసీ లైజనింగ్ అధికారిని నియమించడం వంటి కీలక నిర్ణయాలు కార్మికుల సంక్షేమానికి దోహదపడ్డాయని గుర్తు చేశారు. మీ పాలనలో సింగరేణికి కొత్త బొగ్గు బావులు రాకుండా కుట్రలు చేసి, సంస్థ అస్తిత్వాన్నే దెబ్బతీశారని, ఆర్థికంగా బలహీనపరిచారని విమర్శించారు. గడిచిన 10 ఏళ్లలో సింగరేణి ఎలా వంచించారో అప్పటి టిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం అయినా కవిత ను అడిగితే చెప్తుందన్నారు. ఇప్పుడు అకస్మాత్తుగా సింగరేణిపై ప్రేమ చూపించినా, కార్మికులు గానీ, ప్రజలు గానీ నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిని బలపరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఒప్పందాలు, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వంటి నిర్ణయాలు సింగరేణి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి రైతులను, కార్మికులను ఇబ్బంది పెట్టినప్పటికీ, వాటిని ఎదుర్కొంటూ కార్మిక, రైతు పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడిందన్నారు. తెలంగాణ




రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల నాయకత్వంలో సింగరేణి సంస్థను బలపరచి, కార్మికుల హక్కులను కాపాడుతున్న ప్రస్తుత ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు మానుకుని, మీ పాలనలో చేసిన తప్పులకు ముందుగా సమాధానం చెప్పాలని మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నామని జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు జెట్టి శంకర్ రావు, నరసింహ రెడ్డి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, త్యాగరాజన్, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, ఏనుగు రవీందర్ రెడ్డి, సెక్రటరీ రాపర్తి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సవాతిలో పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ



**వాంకిడి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలోని సవాతి గ్రామపంచాయతీలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సవాతి గ్రామ సర్పంచ్ సోయం చంపబాయ్, ఉప సర్పంచ్ సోనూర్లే నానాజీ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ ఎంతగానో ఉపయోగపడుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పశు వైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, పాల్గొని పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే గ్రామస్తులు సవాతి మాజీ ఉప సర్పంచ్ సోయం భీంరావ్ సర్పంచ్,డోడ్డీగూడ సర్పంచ్ మడవి నాగోరావ్,భీంరావ్, మడవి సోనే రావు, కోట్రాగే సంతోష్, తుడసం రాము, అదే మనోహర్, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పాఠశాల పూర్వవైభవానికి నోచుకునేనా!




**మంచిర్యాలరూరల్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నగర పరిధిలోని పాతమంచిర్యాలలో నెలకొల్పబడిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేవలం ఒక విద్యాసంస్థ మాత్రమే కాదు... అది ఒక త్యాగానికి, ఒక సంకల్పానికి, ఎన్నో జీవితాల మార్పుకు నిదర్శనం. దివంగత మాజీ ఎమ్మెల్యే గోనే హనుమంతరావు ఆయన సోదరుడు శ్యామ్ సుందర్ రావుల మాతృమూర్తి అండాలుదేవి జ్ఞాపకార్థం పేద విద్యార్థులు చదువుకోవాలనే మహోన్నత ఆశయంతో ఈ పాఠశాల కోసం భూమిని దానం చేయడం ద్వారా ఒక గొప్ప విద్యా ఉద్యమానికి నాంది పలికారు. ఈపాఠశాల గడప దాటి వెళ్లిన ఎందరో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత శిఖరాలనుఅధిరోహించారు. గత15 సంవత్సరాల క్రితం ఇక్కడే 10వ తరగతీ పూర్తి చేసిన విద్యార్థులు వివిధ డిగ్రీలు పూర్తి చేసి పలు రంగాలలోసేవలందిస్తున్నారు.

ఇదే గ్రామానికి చెందిన పాయలి రూప్‌కుమార్ ఎంబీబీఎస్ పూర్తి చేసి హైదరాబాద్‌లో వైద్యుడిగా సేవలందిస్తున్నారు. ఎడ్ల సాయికృష్ణ అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేసి నేడు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ఏఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. చందన అనే యువతి ఇదే పాఠశాల విద్య పూర్తి చేసి ఒక్కక్క మెట్టు ఎక్కుతు ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించి సమాజానికి సేవ చేస్తున్నారు. అల్లాడి పవన్ కుమార్ ఇక్కడే పదవ తరగతి పూర్తి చేసి ఐఐటి బాసర లో బిటెక్ పూర్తి చేసి సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా హైదరాబాద్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇలాంటి వందల కథలు ఈ పాఠ శాల చరిత్రలో దాగి ఉన్నాయి. ఒకప్పుడు వందలాది విద్యార్థులతో కళకళలాడిన ఈ విద్యాలయం నేడు కేవలం150 మంది విద్యా ర్థులకే పరిమితం కావడం అత్యంత శోచనీయం. అసలు ప్రశ్న ఇక్కడే మొదలవుతుంది. ఈ పరిస్థితికి కారణమెవరుఅని గ్రహిం చాలి. అధికారులు చెబుతున్న సమాధానం. "మేము అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం, కానీ ప్రజలు తెరుకోవడం లేదు." నేటి సమాజంలో విద్య ఎంత అవసరమో అందరికీ తెలుసు. కానీ ఆ విద్య ప్రభుత్వ పాఠశాలలో దొరుకుతుందన్న నమ్మకం తల్లిదండ్రుల్లో క్రమంగా తగ్గిపోతోంది. ఫలితంగా ఖర్చులు ఎక్కువైనా ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది ప్రభుత్వ విద్య వ్యవస్థకు ఒక హెచ్చరిక. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు కేవలం భవనాలుగా మిగిలిపోకూడదంటే, నాణ్యమైన బోధన, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించే చర్యలు, అధికారుల పర్యవేక్షణ, ప్రభుత్వ పెద్దల చిత్త శుద్ధిఅత్యవసరం. పాతమంచిర్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల చరిత్ర మనకు ఒక విషయం తెలుపుతుంది.

అవకాశం ఇస్తే ప్రభుత్వ పాఠశాలలే రత్నాలను తయారు చేస్తాయి. ఇప్పుడు అవస రం ఉన్నది ఆఅవకాశాన్ని విద్యార్థులకు మళ్లీ సృష్టించడమే. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి స్పందించి చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్లకార్డుతో నిరసన



**మంచిర్యాల, 29, డిసెంబర్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర రాష్ట్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీ ఫెడేషన్లకు పాలకమండల్లు ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని, నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో విడుదల చేయాలన్నారు. ఎంబిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని, సంచారక కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కొత్తగా ఏర్పాటుచేసిన కార్పొరేషన్లకు ఒక్కొక్క కార్పొరేషన్కు రెండువేల కోట్ల నిధులు విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ టెండర్లు రిజర్వేషన్లు అమలు చేయాలని, పారిశ్రామికి రంగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింప చేయాలన్ని డిమాండ్ చేశారు. సోమవారం నుంచి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బీసీల డిమాండ్లపై చర్చ పెట్టి ఆ డిమాండ్ల పరిష్కారం దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు గజ్జలు వెంకటయ్య శాఖపూరి భీమ్సేన్ ధర్మాజీ మల్లేష్ ఆరేందుల రాజేశం కీర్తి బిక్షపతి అంకం సతీష్ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మంచర్ల సదానందం కొట్టి నటేశ్వర్ రామగిరి రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సమస్యలను పండుగ తర్వాత సానుకూలంగా పరిష్కరిస్తాను

• మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
• ఎమ్మెల్యేను కలసి తమ గోడును తెలుపుకున్న పారిశుద్ధ కార్మికులు

**మంచిర్యాల, 29, డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** పారిశుద్ధ కార్మికుల సమస్యలను పండుగ తర్వాత సానుకూలంగా పరిష్కరిస్తానని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హామీ ఇచ్చారు. మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు శుద్ధ మల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో, మంచిర్యాల కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు గోగర్ల ఆశయ, నస్పూర్ అధ్యక్షులు కొయ్యల వెంకటరమణ గ్రామాల అధ్యక్షులు చిప్పకుర్తి అశోక్, నాయకులు బుడిదే శ్యాం కుమార్, ఆవుల శ్రీనివాస్, అవునూరి లింగయ్య, గణేష్, ఆవుల రమేష్, ఆత్మకూరి తిరుపతి, చెప్పుకుర్తి లింగయ్య, జానీ, దిలీప్, సలీం, తదితరులు ఎమ్మెల్యే ను కలసి వారి బాధలు, ఇబ్బందులు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రం ఇచ్చారు. పేదల పెన్నిధిగా మా ప్రియతమ నాయకులుగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. తాము మున్సిపల్ కార్యాలయంలో 1997 నుంచి శానిటేషన్ పారిశుద్ధ విభాగంలో పనిచేయుచున్నామని, ఇంజనీరింగ్ విభాగంలో 30 సంవత్సరాల నుంచి పనిచేయుచున్నామని తమ యందు దయ తలసి మాకు వయసు పైబడినందున మేము పనిచేయలేక పోతున్నామని కావున మా స్థానములో మా కుటుంబ సభ్యుల్లో ఒకరికి మా ఉద్యోగం పెట్టించగలరని తమరిని ప్రార్థిస్తున్నామన్నారు. 76 మంది వాటర్ సప్లైలో పనిచేస్తున్న మాకు సిడిఏ కకు చెప్పి అప్రూవల్ చేయించగలరన్నారు . సార్మరియు విలీన గ్రామాల కార్మికులకు మున్సిపల్ కార్మికులతో సమాన



వేతనం 17,500 లను తమరు సిడిఎంఏ కు చెప్పి అప్రూవల్ ఇప్పించగలరని తమని రెండు చేతులు జోడించి వేడుకున్నారు. అలాగే సంక్రాంతి పండగ సందర్భంగా కార్మికులందరికీ సబ్బులు, నూనె, బట్టలు ఇప్పించవలసిందిగా కూడా ఎమ్మెల్యేను కోరారు. అలాగే కార్మికు లందరికీ మూడు నెలల జీతాలు ఇప్పించవలసిందిగా కోరగా స్పందించిన ఎమ్మెల్యే జీతాలు ఇవ్వమని కమిషనర్ కు చెప్పానని తెలిపారు. అలాగే అన్ని సమస్యలను పండుగ తర్వాత పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి ఖానాపూర్ తహసిల్‌లో ప్రజావాణి




**ఖానాపూర్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు ఆయా మండలాల్లోని తాసిల్ కార్యాలయంలో అనుగుణంగా జరిగే ప్రజావాణి కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఎన్నికల వల్ల కొద్దిరోజులు వాయిదా పడింది తిరిగి ఈ సోమవారం నుండి జిల్లాలో ప్రారంభమైన ప్రజావాణి ఖానాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం ప్రజావాణి కార్యక్రమాన్ని తాసిల్దార్ సుజాత రెడ్డి ఎంపీడీవో రమాకాంత్ ఎంపీ ఓ రత్నకరరావు లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు జిల్లా కలెక్టర్కు ఈ మండల ప్రాంతం నుంచి ఆర్జీ వచ్చినట్లయితే స్పందించేందుకు రెడీగా ఉన్నట్లు పాల్గొన్న అధికారులు తెలిపారు.

## పెన్షన్ ఆగకుండా ఉండేందుకు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌లను మొబైల్ యాప్ ద్వారా,సీఎంపిఎఫ్ ఆఫీసులలో లేదా

◆ ఇంటర్ నెట్ కేంద్రాల ద్వారా సమర్పించాలి
◆ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్



**మంచిర్యాల, 29, డిసెంబర్ (ప్రజా జ్యోతి) :** పెన్షన్ ఆగకుండా ఉండేందుకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అయిన పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ లను మొబైల్ యాప్ ద్వారా,సీఎంపిఎఫ్ ఆఫీసులలో లేదా ఇంటర్ నెట్ కేంద్రాల ద్వారా సమర్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ సోమరం తెలిపారు .సింగరేణి వ్యాప్తంగా దాదాపు 11 వేల మంది పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లు నవంబర్‌లో సమర్పించలేదని సమాచారం అని అన్నారు. ఈ విషయం మీదా సీఎంపిఎఫ్ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించగా. కోల్ మైన్ పెన్షన్ చెల్లించే నోడల్ బ్యాంక్ ఎస్‌బిఐ ధన్‌బాద్ నుండి లైఫ్ సర్టిఫికేట్‌లను సమర్పించని పెన్షనర్లకు పెన్షన్ నిలిపివేయడం గురించి అందిన సమాచారం ప్రకారం లైఫ్ సర్టిఫికేట్‌లు సమర్పించని వారి పెన్షన్‌ను జనవరి ,2026 న నిలిపివేయబోమని తెలిపారన్నారు. అయితే, జనవరి 2026 మొదటి వారంలోపు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని వారి పెన్షన్‌ను జనవరి 2026 నెల పెన్షన్ 1.2..2026 చెల్లించబడదన్నారు. కావున ఈ అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకుని, పెన్షనర్లు ఇకపై ఆలస్యం చేయకుండా కోల్‌మైన్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌కు చెల్లుబాటు అయ్యే లైఫ్ సర్టిఫికేట్‌లను సమర్పించాలని మరోసారి సీఎంపిఎఫ్ అధికారులు తెలిపినారని, కావున పెన్షన్ ఆగకుండా ఉండేందుకు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ లను మొబైల్ యాప్ ద్వారా,సీఎంపిఎఫ్ ఆఫీసులలో లేదా ఇంటర్ నెట్ కేంద్రాల ద్వారా సమర్పించాల వేణు మాధవ్ అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత లేదు

– కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు – జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇసుక, ఇటుక, ఇతర ముడి సామగ్రి కొరత లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం స్పష్టం చేశారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సామగ్రి తగినంత నిల్వ ఉందని, ఈ విషయంలో లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వినియోగించే ఇసుక, ఇటుకల విషయంలో ఎవరైనా ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించినా, అక్రమాలకు పాల్పడినా వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. లబ్ధిదారులు ఇసుక, ఇటుక కొరతకు సంబంధించి వస్తున్న తప్పుడు వార్తలను నమ్మవద్దని సూచించారు. ఎటువంటి సందేహాలకు తావు లేకుండా తమ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ లబ్ధిదారులను కోరారు.

## అసెంబ్లీ సాక్షిగా ఇందిరమ్మ ఇళ్లకు అటవీ శాఖ ఆంక్షలు వివరించిన ఆదివాసి పోరుబిడ్డ ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అసెంబ్లీ సమావేశాల మొదటి రోజే గళం విప్పి సమస్యలు వివరించిన ఖానాపూర్ గిరిజన నియోజకవర్గ ఆదివాసి పోరు బిడ్డ ఎమ్మెల్యే బొజ్జు పటేల్.ఆదివారం సాయంత్రం పెంబి గిరిజన మండలంలోని రాంపూర్, కొసగుట్ట వాయుపేట ఆదివాసి గ్రామపంచాయతీలో సమావేశాలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లను అటవీ శాఖ అడ్డుకోవడాన్ని అసెంబ్లీలో వివరిస్తానని తెలిపి అక్కడి నుండే నేరుగా సమావేశాలకు హైదరాబాద్ బయలుదేరిన బొజ్జు పటేల్ మాట తప్పని మడమ తిప్పనినాయకునిల సోమవారం జరిగిన అసెంబ్లీలో ఉదయ సమావేశాల్లోనే ఈ ప్రస్తావన తీసుకురావడం గమనారం ముఖ్యంగా ఖానాపూర్ నియోజకవర్గంలోని గిరిజన ఆదివాసి బిడ్డల గ్రామాల్లో గూడాల్లో తండాల్లో అటవీ ప్రాంతానికి చేరువగా ఉన్న ప్రాంతాలకు తీవ్రమైన ఆంక్షలు విధించి ఇసుక ఇటిక మట్టి రాయి కనీసం రోడ్లను శుభ్రం చేసేందుకు చెట్లను తీయకుండా కట్టుదిట్టంగా ఉఖుం చలాయిస్తున్న అటవీ శాఖపై తీవ్రంగా దుయ్యబట్టారు ఇటీవల జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం గ్రామస్తుల అవస్థలు వివరించామని తెలియజేశారు ఆదివాసుల పండించిన తమ పంట( కాటన్) పత్తిని సైతం అడవి రోడ్డు గుండా గమ్యానికి చేరనివ్వక పోవడం బాధాకరం అన్నారు. నియోజకవర్గం టైగర్ జోన్ లో ఉండడం తో పాటు దీనికి మరింత దూకుడుగా అటవీశాఖ వ్యవరించడం బాధాకరమన్నారు తమకు ప్రతిపక్షాలతో లొల్లి లేదుగానీ ప్రతిరోజు అటవీ



శాఖ వాళ్ళతో లొల్లి జరగడం దురదృష్టకరమని వివరించారు ఇప్పటికైనా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేసి అటవి శాఖ వల్ల ఆగిపోతున్న ఇంద్రమ్మ ఇండ్లకు అనుమతులు కల్పించాలని అసెంబ్లీ సభ సాక్షిగా కోరిన బొజ్జోపటేల్ వైనం నియోజకవర్గ ప్రజలు స్వాగతీస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు మానవతా దృక్పథంతో పేద అడవి బిడ్డల ఇండ్ల నిర్మాణాలకు అడ్డు రాకుండా ఉండాలని ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్ట్ వ్యతిరేక 252 జీవోను వెంటనే ఉపసంహరించాలి

తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక నాయకులు

**మంచిర్యాల, 29, డిసెంబర్ (ప్రజా జ్యోతి) :** జర్నలిస్ట్ వ్యతిరేక 252 జీవోను వెంటనే ఉపసంహరించాలని మంచిర్యాల జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాల రాస్తే తెలంగాణ ఉద్యమ కారులు చూస్తూ ఊరుకోబోమని, జనరలిస్ట్ ల ఉద్యమానికి తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో 252 ను వెంటనే ఉపసంహరించుకోవాలని, జర్నలిస్టుల హక్కులను కాల రాస్తే తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జర్నలిస్ట్ సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. జీవో నెంబర్ 252 ను వెంటనే ఉపసంహరించి జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ ఇవ్వాలని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా అంటూ విభజించి పాలించే విధానం ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి ప్రజలకు ప్రభుత్వం మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ అనేది గుర్తింపు మాత్రమే కాదని, వృత్తి బాధ్యత, స్వేచ్ఛ గౌరవానికి సంబంధించిందన్నారు. జర్నలిస్టులను ఇబ్బంది పెట్టే ఎటువంటి నిర్ణయాన్ని అయినా ఉద్యమ కారులు వ్యతిరేకిస్తారని జీవో నెంబర్ 252ను వెంటనే ఉపసంహరించలని



జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో జనరలిస్ట్‌ల పాత్ర ఎంతో ఉందని, అలాంటి జనరలిస్ట్ లకు రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు గూడ రాజిరెడ్డి, గోపతి లక్ష్మణ్, పోషన్న, ఎం.రామయ్య, భూమయ్య, సుద్దం బ్రహ్మచారి, రాజయ్య, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్‌ల ఐక్యత వర్ధిలాలి, ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాల ఐక్యత వర్ధిలాలి, జై తెలంగాణ, జోహార్ తెలంగాణ అమర వీరులకు అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 30 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి:ఎస్పీ టి.శ్రీనివాస రావు

గద్వాల డిసెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 20 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు,స్వయంగా స్వీకరించారు.బాధితుల సమస్యలను ఎస్పీ సావధానంగా విని,సంబంధిత అర్జీలను స్వీకరించారు.అనంతరం ఆయా ఫిర్యాదులకు సంబంధించిన పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి,బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,బాధితులకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉంటానని తెలిపారు.పోలీస్ స్టేషన్ స్థాయిలో న్యాయం జరగలేదని ఎవరైనా భావిస్తే,నేరుగా తమను కలిసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.భూ వివాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్టం మరియు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో నిరంతరం సమీక్షించుకుంటూ ప్రజలకు



మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల,వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల వివరాలు:భూ వివాదాలకు సంబంధించినవి%--%10,గొడవలకు సంబంధించినవి%--%02,భార్యాభర్తల మధ్య గొడవలు %--%01,ఇతర అంశాలకు సంబంధించినవి%--%07,ప్రజావాణి కార్యక్రమం ద్వారా బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని అధికారులు తెలిపారు.

## బాలల భద్రతే లక్ష్యం౦ జనవరి 1 నుంచి జిల్లాలో 'ఆపరేషన్ స్మైల్ ప్రారంభం

**- బాల కార్మికత్వం, భిక్షాటన, అక్రమ రవాణాపై కఠిన చర్యలు**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జనవరి 1 నుంచి 31 వరకు జిల్లావ్యాప్తంగా 'ఆపరేషన్ స్మైల్-%శ××%' కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో భాగంగా బాలల అక్రమ రవాణా, బాల కార్మికత్వం, భిక్షాటన వంటి చట్టవిరుద్ధ చర్యలను గుర్తించి కఠినంగా వ్యవహరించనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కానారేన్స్ హాల్‌లో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం అధ్యక్షతన జరిగిన



సమన్వయ సమావేశంలో ఈ నిరDయాలు తీసుకున్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ రత్నం మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు బాల బాలికలను పనిలో నిమగ్నం చేయడం, భిక్షాటనకు దూర్చడం, అక్రమ రవాణా చేయడం వంటి ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, మార్కెట్లు, కార్మిక ప్రాంతాలు, జనసమ్మర్దం గల ప్రదేశాల్లో విస్తృత తనిఖీలు చేపట్టనున్నామని చెప్పారు. గుర్తించిన పిల్లలను చైల్డ్ వెలేర్ కమిటీ (సీ డబ్లు సీ) మార్గంగా సంరక్షణ కేంద్రాలకు తరలించి పునరావాస చర్యలు చేపడతామని తెలిపారు. బాలల దోపిడీకి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసులకు తెలియజేసి సహకరించాలని అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిడబ్ల్యూసీ చైర్మన్ నయీముద్దీన్, జేజేబీ సభ్యురాలు ఎస్తర్ గ్రేస్, డీఈఎంఓ మంజుల, డిసిపిఓ నర్మదా, లేబర్ శాఖ అధికారులు, ఏహెచ్‌టీయూ సిబ్బంది, పలు ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 29(పోరాజా జ్యోతి ప్రతినిధి): ఆధార్‌లో 05, 15 సంవత్సరాల వయస్సు పూర్తయిన పిల్లలకు తప్పనిసరిగా బయోమెట్రిక్ నవీకరణ చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.జోగుళాంబ గద్వాల జిల్లాలో ఉన్న 05 సంవత్సరాలు మరియు 15 సంవత్సరాల వయస్సు పూర్తయిన పిల్లలకు ఆధార్‌లో బయోమెట్రిక్ నవీకరణ తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యు ఐ డి ఏ ఐ)మార్గదర్శకాల ప్రకారం,ఈ వయస్సులలో పిల్లల వేలిముద్రలు,కంటి మణులు,ఫోటో మార్పులకు లోనవుతాయని దృష్టిలో ఉంచుకొని,ఆధార్ వివరాల ఖచ్చితత్వాన్ని నిలుపుకోవడానికి ఈ నవీకరణ అవసరమని



జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా లోని ఆధార్ సెంటర్ లలో తల్లిదండ్రులు /సంరక్షకులు తమ పిల్లల ఆధార్ నవీకరణను సమీపంలోని ఆధార్ నమోదు /నవీకరణ కేంద్రంలో సంబంధిత దృవీకరణ పత్రాలతో తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించడమైనది.సకాలంలో బయోమెట్రిక్ నవీకరణ చేయించుకోకపోతే, భవిష్యత్తులో పాఠశాల ప్రవేశాలు,ప్రభుత్వ పథకాలు, పరీక్షలు మరియు ఇతర సేవలలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.అర్హత కలిగిన ప్రతి పిల్లవాడి ఆధార్ బయోమెట్రిక్ నవీకరణను వెంటనే పూర్తి చేయించుకోవాలని సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని,ఆధార్ నిర్వాహకులు పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## వైకల్యం అనేది శరీరానికే కానీ...లక్ష్య సాధనకు కాదు

**- దివ్యాంగులు పట్టుదలతో లక్ష్యాలను సాదిస్తూ సూర్తీ దాయకంగా ఉంటూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి**

**- దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం**

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి): వైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ తాము అనుకున్న లక్ష్యాల సాధనకు కాదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ఎన్నికల ప్రవర్తన నియమాలు దృష్ట్యా నేడు వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి జనవరి 2026 మాసంలో ఏదో ఒక రోజు ప్రత్యేకంగా దివ్యాంగులకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందనీ తెలియజేశారు. త్వరలోనే ప్రత్యేక ప్రజావాణి తేదీని తెలియజేస్తామని చెప్పారు. కేవలం రెండవ తరగతి చదువుకుంటున్న బుడతడు రాష్ట్రం పేరు చెబితే రాజధాని పేరు, రాజధాని పేరు చెబితే రాష్ట్రం పేరు వెంటనే చెప్పేస్తున్నారు. అతని జ్ఞాపకశక్తికి కలెక్టర్ అభినందనలు తెలిపి సన్మానించారు. జిల్లా సమాఖ్య సభ్యులను కలెక్టర్ శాలువా, మెమెంటో తో సన్మానం చేశారు. దివ్యాంగుల క్రీడలో గెలుపొందిన క్రీడాకారులను మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు.





వేడుకలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా క్రీడల్లో రాణించిన విజేతలకు బహుమతులను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు చాలా పట్టుదల మంచి సూర్తీ ఉంటుందని దానివల్లనే సకలాంగులతో సమానంగా దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలియజేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వాస్తవంగా డిసెంబర్ 3న నిర్వహించుకోవాల్సి ఉందని కానీ దివ్యాంగుల కమిటి వారి సమస్యల పట్ల ఇచ్చిన సూచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దివ్యాంగులు తన వైకల్యాన్ని అధిగమించి అన్ని రంగాల్లో రాణిస్తూ స్ఫూర్తిదాయకంగా ఉంటూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దివ్యాంగుడు అశ్విన్ బాలుని ప్రతిభను అభినందించిన జిల్లా కలెక్టర్

బాలానగర్ ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి చదువుతూ చదువులో ప్రతిభ కనబరుస్తున్న అశ్విన్ తండ్రి పేరు యాదగిరి ప్రతిభాభను చూసి కలెక్టర్ ముగ్ధుడయ్యారు. దివ్యాంగులకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలని, ఆర్థిక సాధికారత సాధించేందుకు అర్హులైన దివ్యాంగులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని దివ్యాంగుల కమిటి అధ్యక్షులు మీసాల మోహన్, మధు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, అడిషనల్ డిఆర్డీఓ సరోజ, మానసిక వైద్యులు డా పుష్ప, తహసిల్దార్ రమేష్ రెడ్డి , సి.డి.పి. ఒ లు, సూపర్వైజర్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

### -ఉత్తర ద్వారంలో శ్రీమహావిషు భక్తులకు దర్శనం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి): ముక్కోటి ఏకాదశి అతి పవిత్రంగా భావించే హిందువులు ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ మహావిషDవును దర్శనం చేసుకోవడానికి వ్యయప్రయాసలకు ఓర్చి దూరాని లేక్క చేయకుండా స్వామి కొలువై ఉన్న దేవాలయాలను దర్శించుకో నెందుకు వెళ్ళడం సర్వ సాధారDం.. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మారుతి నగర్ కాలనీలో అతిపురాతనమైన నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం కల్గిన జనార్ధన (శ్రీమహావిషDవు)నామమంతో మందిరంలో నాలుగు అడుగుల ఎత్తులో గండశిల పీఠం పై శ్రీమన్నా రాయణ విషDమూర్తిగా మూలవిరాట్ అత్యంత సుందర రూపంగా కొలువై ఉన్నారు. శ్రీ మహావిషD రూపంతో నాలుగు చేతులతో శంకు,చక్రం,గదా దరించి భక్తులకు అభయ హస్తం ఇస్తున్నట్లుగా సుందరమైన రూపంతో స్వామివారు భక్తులకు దర్శనమిస్తున్నారు. అయితే 2023 నుండి మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మారుతి నగర్ కాలనీలో ప్రాచీన ఆలయమైన శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో శ్రీమహావిషDవుగా ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిస్తున్న ఆలయం ఉందని "ప్రజా జ్యోతి దినపత్రిక" లో కథనాలు రావడం శ్రీ నగరేశ్వర స్వామి (జనార్ధన ఆలయం) చరిత్ర వెలుగులోకి రావడంతో ఈ ప్రాంతంలోని వారు పట్టణంలోని కోంతమంది భక్తులు గత మూడు సంవత్సరాలుగా ఆలయంలో ఉన్న శ్రీ మహవిషDవు మూర్తిని దర్శించుకుంటున్నారు. అయితే గత కొన్ని సంవత్సరాల క్రితం ఆర్యవైశ్యులు ఈ ఆలయంలో సోమ, శుక్ర, శనివారాలలో శివునితోపాటు ఈ ప్రాంత వాసులచే జనార్ధన స్వామిగా పిలువబడే శ్రీ మహావిషDవుకి ప్రత్యేక పూజలు నిర్వహించేవారు. అయితే 20 సంవత్సరాల కిందట ఆలయాన్ని వదిలేయడంతో శిథిలావస్థకు చేరింది. అయితే కాలనీలలో ఇంత విశిష్టత గల ఆలయాన్ని మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలన్న ఉద్దేశంతో కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు కలిసికట్టుగా ఆలయాన్ని





శుభ్రపరిచి నాగరేశ్వరునికి, జనార్ధన స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాంతోపాటు ప్రతి అమావాస్యకు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ,అయితే గత సంవత్సరం మఖ్తల్ పట్టణానికి చెందిన కట్ట సురేష్ వ్యాపారి ఆలయ చరిత్ర తెలుసుకొని ఆలయం చుట్టుపక్కల ప్రాంతం శుభ్ర పరిచి అభివృద్ధి చేశారు. మనం నగరేశ్వరస్వామి దేవాలయంలోకి అడుగుపెట్టినప్పుడు మొదటగా మనకు ఎంతో ప్రసిద్ధిగాంచిన శివలింగం దర్శనమిస్తుంది. అందులోనే ఉపాలయంగా ఉత్తరం వైపు ఉత్తర ద్వారం గల అత్యంత సుందరమైన శంకు చక్రాలు గదా ధరించిన శ్రీ మహా విషDమూర్తి దర్శనమిస్తాడు. ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం కలిగిన శ్రీ మహావిషDమూర్తి దేవాలయాలను దర్శించుకోవడానికి భక్తులు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. అందుకుగాను గత సంవత్సరం నుండి స్వామివారు ఉత్తర ద్వారం గుండా వచ్చే భక్తులకు నేరుగా దర్శనం ఇచ్చే విధంగా ప్రార్థన గోడకు ప్రత్యేకంగా రాతి ద్వారాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో దొరికిన శాసనాల ప్రకారం కాకతీయ రాజుల పాలనలో మఖ్తల్ లో నలువైపులా పలు దేవాలయాలను నిర్మించారు. రాజుల పాలనలో దేవాలయాలు ధూప దీపాలతో ఓ వెలుగు వెలిగిన ఈ ప్రాంతం భక్తుల సందడితో ఉండెదని శాసనాలు చెబుతున్నాయి. ఎంతో విశిష్టత కలిగిన అతి పురాతనమైన శ్రీశ్రీ నాగరేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారంలో భక్తులచే జనార్ధన స్వామిగా పిలవబడే నేడు ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఉదయం 6:30 నుండి ఉత్తర ద్వారంలో శ్రీ మహా విషDమూర్తి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఇప్పటికే భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఆలయంలో జనార్ధన స్వామిగా పిలవబడే శ్రీ విషDమూర్తిని దర్శించుకుంటే సర్వపాపాలూ వైదొలగుతాయని ఉడిపి పీఠం ధర్మ ప్రచారక్ విద్వాన్ కె.రాఘవేంద్ర చారి అన్నారు.

## గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల మందులు పంపిణి:పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

మల్దకల్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి డివిజన్): మల్దకల్ మండలం నందు పెద్దపల్లి గ్రామంలో గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి గ్రామ సర్పంచ్ కే.శిరీష రాజశేఖర్ రెడ్డి హాజరై,పశు వైద్యాధికారిని డాక్టర్ ఉషతో కలిసి గొర్రెల కాపారులకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని గొర్రెలు,మేకల పెంపకదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలో మొత్తం 400 గొర్రెలు మరియు 100 మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పశువైద్య సిబ్బంది



మధు,గ్రామస్తులు రాజశేఖర్ రెడ్డి,శ్రీశైలం,పాల వెంకటేష్,చిన్న రంగన్న,గొర్రెల కాపారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 82 ఫిర్యాదులు

గద్వాల డిసెంబర్29(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన



ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో నియమాలు తప్పనిసరి:ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు


గద్వాల డిసెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో శాంతి భద్రతలు భంగం కలగకుండా, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడిపితే వాహనం సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానా విధించి కేసు నమోదు చేస్తామని తెలిపారు.బైక్



రేసింగ్‌లు,అతివేగంగా వాహనాలు నడపడం,సైలెన్సర్లు తొలగించి శబ్దం చేయడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.రోడ్లు,పార్కులు మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని పేర్కొన్నారు.శబ్ద కాలుష్యం కలిగించే డీజేలు మరియు అధిక శబ్దంతో మ్యూజిక్ సిస్టమ్‌లకు అనుమతి లేదని తెలిపారు.రహదారులపై గుంపులు గుంపులుగా చేరి అసభ్యంగా ప్రవర్తించడం,ఇతరులకు అసౌకర్యం కలిగించడం నేరమని చెప్పారు. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు,పార్టీలు లేదా ఇతర వేడుకలు నిర్వహించరాదని ఆదేశించారు.రోడ్ సైన్‌బోర్డులు,స్ట్రీట్ లైట్లు వంటి ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఏదైనా ఈవెంట్ లేదా పార్టీ నిర్వహించాలంటే పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో వచ్చే ఫేక్ లింక్స్,కాల్స్‌కు స్పందించవద్దని, బ్యాంక్ లేదా ఓటీపీ వివరాలు ఎవరికీ ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని,అలా చేస్తే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని,పోలీస్ తనిఖీలకు ప్రజలు సహకరించాలని కోరారు.నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులు,మిత్రులతో కలిసి ఆనందంగా,బాధ్యతాయుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించింది.

## మధ్యాహ్న భోజనం సరిగా వండడం లేదని విద్యార్థులు ఆందోళన

గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 29: జోగులాంబ గద్వాల జిల్లా పూడూరు గ్రామ జడ్పీ.హెచ్.ఎస్. హైస్కూల్ సోమవారం రోజున మధ్యాహ్నం భోజనం సరిగ వండటం లేదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.ఇట్టి విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నోసార్లు వంట చేసే వాళ్ల కి మధ్యాహ్నం భోజనం సరిగా చేయమని వంటగదిలో భ్రత పాటించడం లేదు ఉడికి ఉడకని అన్నము పెడుతున్నారు అని అడిగితే మేము చేసేది ఇట్లనే మాకు సరిగా బిల్లులు రావడం లేదు మీకు ఇష్టమైతే వంట చేయమంటే చేస్తాం



లేదంటే దిగిపోతాం ఎవరినైనా కొత్తవారిని పెట్టుకోండి అని నిర్లక్ష్యమైనటువంటి సమాధానం చెపుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు."ఈ విషయపై" హెడ్మాస్టర్ రాముడు నీ చరవాణిలో వివరణ కోరగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ.. వంటవాలతో నేను అనేకసార్లు మధ్యాహ్నం భోజనము సరిగా చేయండి మీరు సరిగా భోజనం చేయకపోవడంతో పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారు అని చెప్పిన కూడా నాకు వంటవారు నిర్లక్ష్యమైనటువంటి సమాధానమే చెబుతున్నారు మేము చేసేది ఇంతే సార్ మీకు ఇష్టమైతే పెట్టుకోండి లేకుంటే లేదు అని మీరు కొత్తగా వచ్చి మాకు లేనిపోని రూల్స్ పెడితే మేము చేయము అని మాట్లాడుతున్నారని హెడ్మాస్టర్ తెలిపారు. అంతేకాకుండా ఎం.ఈ.ఓ. కి,డి.ఈ.ఓ.కి స్కూల్ చైర్మన్ కి ఇట్టి విషయం తెలపడం కూడా జరిగిందని తెలిపారు.

# క్యాంపు తండ సర్పంచ్‌గా ధరావత్ కైక బాధ్యతల స్వీకరణ

- ప్రమాణ స్వీకారం రోజునే అభివృద్ధి పనులు ప్రారంభం...
- వనాలకుంట తండా ప్రజలకు స్వచ్ఛజల శుభారంభం...
- ఎంపీ పోరిక బలరాం నాయక్ చొరవతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం.





**కేసముద్రం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** మండలంలోని క్యాంపు తండ గ్రామపంచాయతీ సర్పంచిగా సోమవారం ధారావత్ కైక నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అలాగే వార్డు సభ్యులు ప్రమాణస్వీ కారం చేసి బాధ్యతలను చేపట్టారు అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని వనాలకుంట తండాలో ఎంపీ పోరిక బలరాం నాయక్ మంజూరు చేసిన రూ.5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ధరావత్ కైక ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజల అవసరాల దృష్ట్యా మినరల్ వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్ గా బాధ్యత బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రారంభించడం విశేషంగా నిలిచింది.

ఈ సందర్భంగా సర్పంచ్ ధరావత్ కైక మాట్లాడుతూ..వనాలకుంట తండాలో తాగునీటి కాలుష్యం కారణంగా ఇప్పటివరకు దాదాపు 25 మంది కిడ్నీ వ్యాధుల బారిన పడడం బాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితిని గుర్తించిన ఎంపీ పోరిక బలరాం నాయక్ వెంటనే స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయడం గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు గొప్ప ముందడుగని అన్నారు. అలాగే,"ఎంపీ ఎప్పటికప్పుడు గిరిజన గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నారని కొనియాడారు.

భవిష్యత్తులో కూడా క్యాంప్ తండ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఆయన సహకారం కొనసాగుతుందన్నారు. ఎంపీ చొరవతో స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం కల్పించడం పట్ల గ్రామపంచాయతీ పాలక మండలి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంపీ బలరాం నాయక్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి, గ్రామ ఉపసర్పంచ్ ధరావత్ శేఖర్,వార్డు సభ్యులు అరుణ, సునీత, అనూష, సరిత, లాలు సృజన్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో యువతకు పెద్దపీట

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్**

**నర్సంపేట డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట కాంగ్రెస్ పార్టీలో యువతకు పెద్దపీట వేస్తున్నట్లు నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు.నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు మా అభిమాన నాయకుడు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షామిలి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మనోజ్ కుమార్ పాల్గొన్నారు, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ అధ్యక్షతన, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో సోమవారం నర్సంపేట కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్బంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువతకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు కాంగ్రెస్ కు యువజన విభాగం వెన్నుముక లాంటిదన్నారు క్రమశిక్షణతో ఉంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను తెలుసుకోవాలని అన్నారు, ప్రజలకు దగ్గర అయి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అదే విదంగా యువజన కాంగ్రెస్ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు, అనంతరం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నుంచి సర్పంచులుగా, ఉప సర్పంచులుగా గెలుపొందిన వారిని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడం ఎల్లా గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తప్పేట వెంకటేశ్వర్లు, బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి సుమంత్, అక్రమ్, కొర్ర రాహుల్, భూక్య గణేష్, గద్ద అఖిల్, మహమ్మద్ సల్మాన్, భూక్య జీవన్, అజీమ్ పాషా, పవన్, వంశీ, దినేష్, రాకేష్, అరుణ్, దేవా, అన్వేష్, దయాకర్, కుమార్, యుగేందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో పెద్దపులి సంచారం

- జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- పులికి ఎవరైనా హాని చేయాలని చూస్తే చర్యలు తీసుకుంటాం







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లాలో మళ్ళీ పులి సంచారం కలకలం రేపుతుంది. ములుగు జిల్లాలో పులి సంచరిస్తుందనే విషయం సోమవారం జిల్లా అటవీశాఖ అధికారులు తెలిపారు.ఆదివారం రాత్రి సమయంలో భూపాలపల్లి అడవి నుండి జాకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టుగా ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందింది.తగు సమాచారం మేరకు ములుగు మండలం అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో,ఫారెస్ట్ బీట్ అధికారుల టీంతో కలిసి పులి అడుగులను గురించడం జరిగింది. పందికుంట నర్సరీ లోకి వెళ్లి కంచె దాటే క్రమంలో పోల్ విరిగినట్లు గుర్తించడం జరిగింది. ములుగు జిల్లాలోకి కోసం పులి రావడం ఇది నాలుగవ సారి అని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. అదేవిధంగా ములుగు మండలం మదనపల్లి, జగ్గన్న పేట, పత్తిపల్లి, పొట్లాపూర్, చింతలపల్లి, పంచొత్కులపల్లి, రాయినిగూడెం, సర్వాపూర్ చుట్టూ ప్రక్కన గ్రామాల ప్రాంతాలలో పులి సంచరించే అవకాశం ఉన్నందున వ్యవసాయ రైతులు,కూలీలు, పశువుల కాపర్లు,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

పెద్దపులికి ఎవరైనా హాని చేయాలని చూస్తే వైల్డ్ లైఫ్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

- వీకెండ్ డెస్టినేషన్‌గా ములుగు జిల్లా
- పర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీలు






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** పర్యాటక శాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్‌గా చేయడానికి ఔత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయడానికి పర్యాటక శాఖ పోటీలు నిర్వహిస్తుందని,ఇందులో భాగంగా రూపొందించిన పోస్టర్ ను ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర తన ఛాంబర్లో సోమవారం విడుదల చేశారు. వీకెండ్ డెస్టినేషన్ గా ములుగు జిల్లా : రాజధాని హైదరాబాద్ నుండి రెండు, మూడు గంటల ప్రయాణంలోనే చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వైభవం, అభయారణ్యాలను ఆస్వాదించాలంటే ఉమ్మడి వరంగల్ జిల్లాను సందర్శించాల్సిందే. కాకతీయుల చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన, యునెస్కోగుర్తింపు పొందిన రామప్ప, వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి దేవాలయం, ఘణపురం కోటగుళ్లు, లక్నవరం సరస్సు,పాకాల సరస్సు, భోగత జలపాతం, మేడారం జాతర, ఏటూరు నాగరం, తాడ్వాయి అభయారణ్యాలు,పాండవుల గుహలు వంటివి దేశ,విదేశీ పర్యాటకులు ఇష్ట పడే ప్రాంతాలు చాలా ఉన్నాయి. సాహస క్రీడల ప్రాంతాలు, చరిత్రక లోకల్ ఫుడ్ వరంగల్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల పరిచయంలో భాగంగా 100 ప్రదేశాలను 'వీకెండ్ డెస్టినేషన్లు' గా మార్చేందుకు పర్యాటక అభివృద్ధి సంస్థ సరికొత్త ప్రయత్నాన్ని ప్రారంభించింది. ఇప్పటికి అంతగా వెలుగులోకి రానివి ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయాప్రాంతాలకు హైదరాబాద్‌తో పాటు జిల్లాల నుం పర్యాటకుల్ని పెంచాలన్నది ప్రధాన లక్ష్యం.

**వీకెండ్ ట్రిప్ ప్లాన్స్....:** వీకెండ్ ట్రిప్ లపై ఆసక్తి ఉన్నవారు హైదరాబాద్ లోనే సుమారు 10 లక్షల మంది ఉంటారని పర్యాటక సంస్థ అంచనా వేసింది. ప్రధానంగా ఐటీ ఉద్యోగులతోపాటు వర్సిటీల్లో విద్యార్థులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు తమ స్నేహితులు, కుటుంబాలతో ప్రయాణాలకు ఆసక్తి చూపిస్తున్నారని గుర్తించింది. ఈ 'హైపర్ లోకల్ టూరిస్టు'లను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి 50-250 కి.మీ. దూరంలో 100 వారాంతపు పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సేకరిస్తోంది. ప్రధానంగా శని,ఆదివారాలు.. లేదా ఇతర సెలవు రోజుల్లో ఒకట్రెండు రోజులు సరదాగా వెళ్లివచ్చే ప్రదేశాలను ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ, సమీపంలోని వసతి సదుపాయాలు.అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్,స్థానిక వంటకాలు వంటి పూర్తి సమాచారాన్ని పర్యాటక సంస్థ అధికారులు సేకరిస్తున్నారు.

**100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పోటీలకు ఆహ్వానం :** రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించే విధంగా 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ వల్లూరు క్రాంతి వెల్లడించారు.తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా 3 ఫొటోలు, 60 సెకన్ల వీడియో,వంద పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జన వరి 5లోగా ఎంట్రీలను పంపాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తదితర వివరాలను తెలుపాలని సూచించారు.ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.50 వేలు,రూ. 30 వేలు,రూ.20 వేలు ఇస్తామన్నారు.పది మందికి కన్సొలేషన్ బహుమతులు అందజేస్తామని అన్నారు. సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్‌లో బహుమతులను ప్రదానం చేస్తారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్ రావు,జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం.శివాజీ,డి పిఆర్ఓ రఫిక్,టూరిజం ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్ కుసుమ సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ




**పర్వతగిరి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలకేంద్రంతో పాటు కల్లెడ గ్రామంలో పశువుల వైద్యాధికారి డాక్టర్ రాజు ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అధితిగ పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుల్లూరి రజనీకాంత్,ఎరసాని వెంకన్న,గోలుసుల ఐలయ్య, రామసాని వెంకన్న, గడ్డం కిష్టయ్య, జంగా రాములు,ఎరసాని సంతోష్, అధోండ బిక్షపతి మరియు గోపాలమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లిలో గేటు వాల్వకు మరమ్మతులు చేసి సమస్యను తీర్చిన సర్పంచ్

**సర్పంచ్ రాపాక పద్మప్రశాంత్ (త)**






**రాయపర్తి డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా కాట్రపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగడి సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద ప్రధాన నీటి సరఫరా గేట్ వాల్ సమస్యను తెలుసుకుని అట్టి గేట్ వాల్ ను మరమ్మతు చేపించి ప్రజలకు నీటి ఇబ్బంది కలగకుండా ఉండాలని సమస్యను పరిష్కరించిన కాట్రపల్లి గ్రామ సర్పంచ్ రాపాక పద్మ ప్రశాంత్(త) ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ గుండ్లపల్లి మధు, వార్డు మెంబర్లు చిట్యాల వెంకన్న, నాసర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాయపర్తిలో ప్రజావాణికి విశేష స్పందన

- నూతన సర్పంచికి సమస్యల వెలువ
- సర్పంచ్ గారె సయేంద్ర బిక్షపతి



**రాయపర్తి డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ లో సోమవారం ఏర్పాటు చేయబడిన ప్రజావాణి కార్యక్రమానికి రాయపర్తి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయడమే ప్రత్యేక ఎజెండా అని గ్రామ ప్రజల నుండి వచ్చిన పిర్యాదు పత్రాలను తీసుకొని వాటిని పరశీలించి వాటిని అతి త్వరలో పరిష్కరిస్తామని ఇంకా ఎలాంటి సమస్యలున్నా పాలకవర్గం దృష్టి కి తీసుకురావాలని పై అధికారులతో మాట్లాడి త్వరగా సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి వినోద్ ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, బిల్ కలెక్టరు మల్లయ్య, తదితరులు పాలుగోన్నారు.

## కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి




**తొర్రూరు, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ మున్సిపల్ కార్మికుల సమస్యలపై సోమవారం కమిషనర్ శ్యాంసుందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రకాల సరుకుల, వస్తువుల ధరలు పెద్ద ఎత్తున పెరిగిన నేపథ్యంలో ఒక కార్మిక కుటుంబం జీవించటానికి నెలకు కనీసం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధనిక వర్గాలకు ఇస్తున్న సబ్సిడీలను, రుణమాఫీలతో పోల్చుకుంటే రెక్కలు ముక్కలు చేసుకుని చెమటలు చిందిస్తున్న కార్మిక వర్గానికి కనీస వేతనం పెద్ద సమస్య కాదని అన్నారు. మున్సిపల్, గ్రామపంచాయతీ, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ తదితర చిరు ఉద్యోగులకు నెల నెల పెరుగుతున్న ఖర్చులతో అష్ట కష్టాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు స్పందించి వెంటనే కనీస వేతనాన్ని అమలు చేయాలని లేదంటే ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. తొర్రూర్లో మున్సిపల్ కార్మికులకు 17 నెలలుగా రాని సబ్బులు, కొబ్బరి నూనె బిల్లులు వెంటనే ఇవ్వాలని కమిషనర్ ను కోరారు. ఈఎస్ఐ సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించాలని ఆయన అన్నారు. స్పందించిన కమిషనర్ పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వేల్పుగొండ మహేందర్ తొర్రూర్ యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, మాచర్ల మురళి, సోమయ్య, అర్వపల్లి ,వెంకన్న, సురేష్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాలి రూప్సింగ్ కుటుంబాన్ని పరమార్శించిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత

- అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం రూ.3,000 ఆర్థిక సహాయం అందజేసిన సమ్మి గౌడ్



**కేసముద్రం, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** కేసముద్రం మండలం భూక్యారాం తండా గ్రామపంచాయతీ హౌసలి తండాకి చెందిన రాధమ్మ భర్త మాలి రూప్ సింగ్ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులవగా స్థానిక గ్రామ సర్పంచ్ జాటోత్ సోమి, నునావత్ నరేష్, మాల్లి నరేష్, సురేష్ వారు అందించన సమాచారం మేరకు వారి కుటుంబ సభ్యులు కుమార్తెలు కాంతమ్మ, భద్రమ్మ, కుమారులు స్వామి, నాగేశ్వరరావు లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు. సమ్మయ్య గౌడ్ చిలువేరు...అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.3,000 ఆర్థిక సహాయం అందజేసి అన్ని విధాల వారి కుటుంబానికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు సమ్మిగౌడ్ ..ఈ సందర్భంగా తండా వాసులు మాట్లాడుతూ... మండల కేంద్రంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి నిరుపేదలకు చేస్తున్నటువంటి సేవలు అభినందనీయమని ఇలాంటి సేవలు అందిస్తున్నందుకు వారికి వారి కుటుంబానికి ఆ దేవుడి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాటోత్ సోమి, మహమూద్ పట్నం గ్రామ పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకుబ్, వార్డు సభ్యులు భద్రయ్య, బాల్ సింగ్, రమేష్,యూత్ అధ్యక్షులు జాటోత్ సంతోష్, యాకూబ్, నరేష్,భద్రయ్య,వీరన్న, సురేష్,శ్రీను,నరేష్, వెంకన్న,వీరన్న, దేవేందర్,పోలీస్, యాకోబ్,రమేష్, ఏఎన్ఎం కవిత,ఆశా వర్కర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి కళా సహకారం వేళ "కల్యాణ లక్ష్మి"

- జసర్పంచ్ కత్తుల కళ్యాణి యాకంతం యాదవ్



**నెల్లికుదురు డిసెంబరు 29, (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అధికారంలోకి వచ్చిన ఆనంతరం నిరు పేదలకు వరం గా కల్యాణ లక్ష్మి మారిందని కత్తుల కళ్యాణి యాకాంతం యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని రావిరాల గ్రామంలో స్థానిక శాశన సభ్యులు డాక్టరు భూక్య మురళి నాయక్ ఆదేశానుసారం గ్రామంలో కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ది దారులకు సర్పంచ్ కళ్యాణి పంపిణి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, గ్రామానికి చెందిన ఆడపడచులు వివాహం చేసుకున్న ప్రతి ఆడబిడ్డ కుటుంబాలకు ప్రభుత్వం పాలకవర్గం ఎల్లవేళలా అండగా ఉంటుందని వారుహామీ ఇచ్చారు.రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను గడపగడపకు రాజకీయా లకతీతంగా అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆరె తరుణ్,వార్డుసభ్యులు కడారి వెంకటమల్లు, సుప్రియ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తుల కృష్ణమూర్తి, మార్క జనార్ధన్, మార్క రాములు, కత్తుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బద్దం రంగారెడ్డి దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు





**రాయపర్తి డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండ లం జగన్నాథపల్లి గ్రామంలోగ్రామా మాజీ సర్పంచ్ బద్దంరంగా రెడ్డి దశదినకర్మ కార్య క్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పి0చ్చి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, భూక్య సమ్మయ్య, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, నంగు నూరి అశోక్, మహేందర్ రెడ్డి, సిరికొండ కృష్ణారెడ్డి, ఆకుల సురేందర్రావు, నయీమ్, రామారావు మండల జిల్లా స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి మృతికి బిఆర్ఎస్ నాయకుల సంతాపం



**రాయపర్తి డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నధపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు బద్దం రంగా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, పెద్దగోని జీవన్ స్థానిక నాయకులు అయిన డికొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవి అరెస్ట్




**నర్సంపేట డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మాజీ సర్పంచ్ ల పెండింగు బిల్లులను కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడంతోనే పెండింగ్లో ఉన్నటువంటి సర్పంచ్ ల బిల్లులను అప్పటి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో పాటు సీతక్క మోసపూరిత 420 హామీలతో పాటు మీ బిల్లులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మా బిల్లులు మాకు వస్తాయని నమ్మకంతో అధిక వడ్డీలు కట్టలేక కొందరు ఆత్మహత్యలు చేసుకోవడడం కూడా జరుగుతున్నటువంటి పరిస్థితులు కూడా చూశారు. ఇకనైనా మా బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తావున్నాం మీరు ఇచ్చినట్టవంటి హామీలను మేము అడిగితే అక్రమంగా పోలీస్ స్టేషనలో నిర్బందిస్తున్నారు ఇకనైనా మా బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు కొడారి రవి హెచ్చరించారు.

# పిల్లలు పైలం..

## జిల్లాలో పెరిగిన చలి తీవ్రత

### పదేళ్లలోపు చిన్నారులపై వైరస్ల పంజా

### దగ్గు, జలుబు, జ్వరంతో ఆస్పత్రులకు..



**జిల్లాలో రోజురోజుకూ చలి ప్రభావం పెరుగుతోంది. ఉదయం, సాయంత్రాల్లో ఉష్ణోగ్రత లు గణనీయంగా పడిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది. చల్లని వాతావరణంతో వైర స్లు విజృంభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తల్లిదం డ్రులు అధిక జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.**

నిడమనూరు, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): జిల్లాలో రోజురోజుకూ చలి ప్రభావం పెరుగుతోంది. ఉదయం, సాయంత్రాల్లో ఉష్ణోగ్రత లు గణనీయంగా పడిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది.
చల్లని వాతావరణంతో వైర స్లు విజృంభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తల్లిదం డ్రులు అధిక జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

**ఆరోగ్య కేంద్రాల్లో రద్దీ**

వైరస్ కారణంగా జిల్లాలో చిన్నారులు, వృద్ధులు జలుబు, దగ్గు, జ్వరంతో ఆస్పత్రులకు వెళ్తున్నారు. దీంతో వారం రోజులుగా ఆస్పత్రుల్లో రద్దీ పెరిగింది. తేమ ఎక్కువగా ఉన్న వాతావరణంలో వైరల్ ఇన్ఫెక్షన్లు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. చలికి పిల్లల రోగనిరోధక శక్తి బలహీనపడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ



ఆస్పత్రులతోపాటు ప్రైవేట్ క్లినిక్ లలో చిన్నారుల తాకిడి పెరిగింది.

**వణికిస్తున్న చలి..**

జిల్లాలో చలి వణికిస్తోంది. ముఖ్యంగా ఉదయం సగటు ఉష్ణోగ్రతలు 6 నుంచి 9 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. చల్లగాలులు వీస్తున్నాయి. దీంతో ఉదయం పాఠశాలలకు వెళ్లే చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నెలంతా చలి ప్రభావం ఉంది. దీంతో పిల్లల్లో సీజనల్ ఇన్ఫెక్షన్లు విస్తరిస్తున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు.

**గాలి కాలుష్యం..**

శీతల గాలులు తీవ్రమవుతున్న నేపథ్యంలో గాలిలో కాలుష్యం కూడా పెరుగుతోంది. దీంతో చిన్నారుల్లో దగ్గు, జలుబు, గొంతు ఇన్ఫెక్షన్లు ఎక్కువైయ్యాయి. 8 ఏళ్ల లోపు పిల్లల్లో శ్వాసకోశ సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. పాఠశాలల్లో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

**పాఠశాలల వేళల్లో మార్పు..**

తీవ్ర చలి నేపథ్యంలో కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదే శాల మేరకు శనివారం (డిసెంబర్ 20) నుంచి పాఠ శాల పని వేళలు మారాయి. ఉదయం 9:40 నుంచి సాయంత్రం 4:30 వరకు స్కూళ్లు పనిచేస్తాయి. చిన్నారులు ఉదయ చలికి ఇబ్బంది పడకుండా ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి, వాతావరణ శాఖ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

**వైద్యుల సూచనలు..**

ఉదయం,సాయంత్రాల్లో వెచ్చని దుస్తులు తప్పనిసరి.
ఆ బయటకు వెళ్లేటప్పుడు చెవులు, ఛాతీ, పాదాలను పూర్తిగా కప్పే జాకెట్లు, సాక్స్ ఉపయోగించాలి. చల్లని నీరు, ఐస్వాటర్, చల్లని పదార్థాలు ఇవ్వకూడదు. ఇంట్లో వెంటిలేషన్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. జ్వరం, నిరంతర దగ్గు,శ్వాస ఇబ్బంది ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

# కో-ఆప్షన్‌పై ఆశలు..


### ప్రతి పంచాయతీ పాలకవర్గంలో ముగ్గురు సభ్యులు

### సభ్యుల ఎంపికలో సర్పంచులు, ఎమ్మెల్యేలే కీలకం

### గ్రామాల్లో అప్పుడే కసరత్తు షురూ.. పదవిపై ఆశావహుల కన్ను

**గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి.. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతలూ చేపట్టారు.. కోలాహలం ముగిసింది. ఇప్పుడు అందరి దృష్టి కో ఆప్షన్ సభ్యులపై పడింది. వీరికి వార్డు మెంబర్లతో సమాన హోదా ఉండటంతో వీటిపై ఆశావహుల కన్ను పడింది. ఆయా పార్టీలు, సర్పంచ్ ల మద్దతుదారులు.. వార్డు మెంబర్లుగా పోటీ చేసి ఓడిపోయిన వారు.. ఇలా ఎందరో వీటిపై ఆశలు పెట్టుకున్నారు. పంచాయతీరాజ్ చట్టంతో కొత్త పదవులు పుట్టుకొచ్చాయి. ఉపసర్పంచు, జాయింట్ చెకపవర్ అధికారం ఇవ్వడంతో ఇప్పటికే పలువురు ఆ పదవిని దక్కించుకున్నారు. ఇప్పుడు మరికొందరు కో-ఆ ప్షన్ పదవిపై ఆశలు పెట్టుకొన్నారు.**

నిడమానూరు ,డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి.. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతలూ చేపట్టారు.. కోలాహలం ముగిసింది. ఇప్పుడు అందరి దృష్టి కో ఆప్షన్ సభ్యులపై పడింది. వీరికి వార్డు మెంబర్లతో సమాన హోదా ఉండటంతో వీటిపై ఆశావహుల కన్ను పడింది. ఆయా పార్టీలు, సర్పంచ్ ల మద్దతుదారులు.. వార్డు మెంబర్లుగా పోటీ చేసి ఓడిపోయిన వారు.. ఇలా ఎందరో వీటిపై ఆశలు పెట్టుకున్నారు. పంచాయతీరాజ్ చట్టంతో కొత్త పదవులు పుట్టుకొచ్చాయి. ఉపసర్పంచు, జాయింట్ చెకపవర్ అధికారం ఇవ్వడంతో ఇప్పటికే పలువురు ఆ పదవిని దక్కించుకున్నారు. ఇప్పుడు మరికొందరు కో-ఆ ప్షన్ పదవిపై ఆశలు పెట్టుకొన్నారు. ఈ నెల 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో జరిగిన పం చాయతీ ఎన్నికల కోలాహలం ముగిసిన కొత్త సర్పంచులు బాధ్యతలు చేపట్టాక ఇప్పుడు అందరి దృష్టి ఈ పదవులపై పడింది. తమకు సంబంధించిన వారు వార్డు మెంబర్లుగా ఎన్నిక కాని చోట్ల సర్పంచ్లు కోఆప్షన్ సభ్యుల ఎంపికలో జాగ్రత్తగా తమ మద్దతుదారులను ఎన్నునేందుకు అప్పుడే పావులు కదుపుతున్నారు. నూతన పంచాయతీరాజ్-2018 చట్టం ప్రకారం గ్రామపంచాయతీ పాలక వర్గంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లతో పాటు ముగ్గురు కోఆప్షన్ సభ్యులను ఎన్నుకుం టారు. కోఆప్షన్ సభ్యులకు ఓటు హక్కు మినహా వార్డు



మెంబర్లతో సమాన హోదా ఉండటంతో ఈ పదవులపై ఇప్పుడు గ్రామాల్లో తీవ్ర చర్చ జర గుతోంది. ఒక్కో పంచాయతీలో ముగ్గురు చొప్పున కోఆప్షన్ సభ్యులు నియమితులు కానున్నారు. అయితే సభ్యుల ఎంపికలో సర్పంచ్, ఉపసర్పంచ్ లే కీలకంగా వ్యవరించనున్నారు. ఇంకా అధికారికంగా పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాకున్నా.. త్వరలో ఉత్తర్వులు జారీ కానుండగా దీనిపై గ్రామాల్లో అప్పుడే కసరత్తు ప్రారంభించారు.

**-ప్రతి జీపీలో ముగ్గురికి అవకాశం**

వాస్తవానికి ఎవరిని కో-ఆప్షన్ సభ్యులుగా నియమించాలో చట్టంలో పేర్కొన్నారు. కో-ఆప్షన్ సభ్యులకు ఓటు హక్కు తప్ప వార్డు సభ్యులకు ఉండే ఇతర అధికారాలు, హోదా కల్పించారు. గ్రామపంచాయతీ సమావేశాలకు కో-ఆప్షన్ సభ్యులకు కూడా ఆహ్వానించాల్సి ఉంటుంది. అయితే తీర్మానాల ఆమోదం, ఇతర అధికారాలకు వీరికి ఏమేరకు ప్రాధాన్యత ఉంటుందనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ సభ్యులుగా మైనార్టీ సామాజికవర్గానికి చెందిన వారినే నియమించడం ఆనవాయితీగా వస్తోంది. కానీ గ్రామపంచాయతీ కో-ఆప్షన్ సభ్యుల నియామకంలో మాత్రం ప్రభుత్వం విభిన్నమైన విధానాన్ని అనుసరించేలా చట్టంలో పెర్కొంది. కొత్త పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీల్లో ముగ్గురిని కో-ఆప్షన్ సభ్యులుగా నియమించనుండగా పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగితో పాటు గ్రామ సమాఖ్య అధ్యక్షురాలిని తప్పకుండా నియమించాలి. అలాగే గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన స్థల దాతకు సైతం కో-ఆప్షన్ సభ్యుడిగా అవకాశం కల్పించవచ్చు. లేదా గ్రామానికి సేవ చేసే ఎన్నారైని నియమించుకోవచ్చు. దీంతో జిల్లాలో 1782 గ్రామ పంచాయతీ లకు గాను నల్లగొండ జిల్లా అనుముల మండలంలోని పేరూరు గ్రామాల్లోని ఎస్టీ రిజర్వేషన్ కావడంతో అక్కడ ఎవరు లేకపోవడంతో పంచాయితీ ఎన్నికలకు ఒక నామినేషన్ దాఖలు కాకపోవడంతో అధికారులు ఎన్నికలు నిర్వహించలేదు. మిగితా పంచాయతీలల్లో ముగ్గురు చొప్పున మొత్తం 5343 మంది కో-ఆప్షన్ సభ్యుల నియామకాన్ని జిల్లాలో త్వరలోనే చేపట్టనున్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచి ఎక్కువగా ఉండటంతో కో-ఆప్షన్ పదవులు సైతం ఆ పార్టీ మద్దతుదారులకే దక్కే అవకాశం కనిపిస్తోంది.. అయితే కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకునేందుకు కొన్ని గ్రామాల్లో రిటైర్డు ఉద్యోగులు లేరు. ముఖ్యంగా కొత్త పంచాయతీలు, తండాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. అలాగే గ్రామ సమాఖ్య అధ్యక్షులు సైతం కొన్ని గ్రామాలకు లేరు. పంచాయతీలకు స్థలాన్ని ఇచ్చేందుకు ఎంత మంది ముందుకు వస్తారో తెలియదు. అలాంటప్పుడు కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక ఎలా ఉంటుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

నాంపల్లి, డిసెంబర్,29(ప్రజా జ్యోతి): పాఠశాల పర్యవేక్షణలో భాగంగా సోమవారం నాంపల్లి మండలంలోని ఎస్ డబ్ల్యూ లింగోటంలో ఎంపీపీ పాఠశాలను మండల విద్యాధికారి కే



మల్లికార్జున రావు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎస్ మాక్ టెస్ట్ 31లోపు నిర్వహించాలని తెలిపారు. అలాగే ప్రతి పాఠశాలలో ఐటమ్ బ్యాంక్ జిరాక్స్ కాపీ ఉంచి విద్యార్థులకు ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. టీచర్ సపోర్ట్ గ్రూప్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు.

## బిఆర్ఎస్ కుటుంబమే నా బలం

### కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

తుంగతుర్తి, డిసెంబర్ 29,(ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తల కుటుంబాలను సోమవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన పంచాయతీరాజ్ శాఖ రిటైర్డ్ ఈ ఈ తీపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి యమునమ్మ ఇటీవల మరణించడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తుంగతుర్తి మండల





కేంద్రంలో నాగారం సాక్షి పత్రిక విలేఖరి భాష మేనకోడలు షాబీన మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించి బండ రామారం గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షులు చల్ల సాయి తాత చల్ల సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త కుటుంబం నా కుటుంబంతో సమానం అన్నారు. కష్టసుఖాల్లో బిఆర్ఎస్ ఎప్పుడూ తన కార్యకర్తల పక్షానే నిలుస్తుంది అని అన్నారు. పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా బలంగా నిలబడి భవిష్యత్తులో మరింత శక్తివంతమైన పోరాటానికి సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, గుండె గాని రాములు గౌడ్, మోరిశెట్టి ఉపేందర్, దొంగరి శ్రీనివాస్, కల్లెట్లపల్లి శోభన్ గొపగాని శ్రీనివాస్, మట్టిపల్లి వెంకట్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుదిరితే మానవ సేవ.. లేదంటే మాదవ సేవ..!

### సేవే పరమార్థం అంటున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ తిరుమల నిత్య అన్నదానం లో సేవకుడిగా

మిర్యాలగూడ, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి ): ఆయన ఎమ్మెల్యే గా కంటే.. సామాజిక సేవకుడిగానే బహుళ ప్రాచుర్యం పొందాడు..



నిత్యం మానవ సేవలో గడిపే ఆయన.. వీలు దొరికితే మాధవసేవకి అంకితమవుతారు.. ఏదైనా సేవే పరమార్థంగా భావిస్తారు.. ఆయనే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). సోమవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లి వెళ్ళగానే వెంగమాంబ నిత్య అన్నదాన సత్రం లో శ్రీవారి మహా అన్నదాన ప్రసాద వితరణలో సేవకుడిగా చేరిపోయారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డిస్తూ తన భక్తి తత్పరతను, సేవా గుణాన్ని చాటుకున్నారు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్. వెంకటేశ్వర స్వామి పై అమితమైన భక్తి కలిగిన బిఎల్ఆర్ సంవత్సరంలో వీలు చిక్కినప్పుడల్లా తిరుమల తిరుపతికి వెళ్లి సేవ, ప్రత్యేక పూజల్లో పాల్గొంటూ ఉంటారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేస్తా: కమిషనర్ పి శ్రావణి



ఆర్మూర్, డిసెంబర్, 29 (ప్రజా జ్యోతి) ఆర్మూర్, మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రావణి, తనదైన రీతిలో ముందుకు వెళ్తున్నారు.బాధ్యత తీసుకొని రెండు వారల్లోనే 10 వార్డులు పర్యవేక్షణ చేసి ప్రతి వార్డ్ లో ముఖ్య మైన సమస్యలు పరుశుధ్యం డ్రైనేజీ రోడ్లసమస్యలను గుర్తించి పనులను చేపట్టాలని వార్డ్ అధికారి నోటిస్ లో పెట్టారు.ఇంకా బర్త్ డెత్ సర్టిఫికెట్ ల విషయం లో కొంచెం సాంకేతిక లోపం వల్ల లెట్ కావడం జరుగుతుంది తొందరలోనే ఆ సమస్య తీరుతుందిఇంకా ఆర్మూర్ కోటర్మూర్ మామిడి పల్లి మున్సిపల్ పరధి లో జరుగుతున్న కట్టడాలను పార్శిలించడం జరిగింది వాటిపైన కూడా సమాచారం తీసుకొని పర్మిషన్ లేకుండ నిర్మాణాలు ఉంటే గనుక పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాపర్మిషన్లేకుండా అలాంటి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు ఇంకా ప్రతి వార్డు లో కి వెళ్లి సమస్య లను తెలుసుకొని పరిష్కారం దిశా గా నావంతు కృషి చేస్తా మా మున్సిపల్ అధికారులు సిబ్బంది కలసి ఆర్మూర్ అభివృద్ధి లో కి తేవడానికి ప్రయత్నం చేస్తాం

## జగదాంబ తండా గ్రామ అభివృద్ధికి హామీ

- ఎంపిడిఒను కలసి సన్మానించిన నూతన పాలకవర్గం



నిజామాబాదు రూరల్: డిసెంబర్, 29 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలంలోని జగదాంబ తండా గ్రామానికి నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం శుక్రవారం మండల ఎంపిడిఒను మర్యాదపూర్వకంగా కలసి సన్మానించింది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను పాలకవర్గం సభ్యులు, వీడిసి సభ్యులు ఎంపిడిఒ దృష్టికి తీసుకువచ్చారు.గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య, రహదారుల దుస్థితి, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు, ఇతర మౌలిక వసతుల లోపాలపై పాలకవర్గం విపులంగా వివరించింది. దీనికి స్పందించిన ఎంపిడిఒ మనోహర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, రాబోయే 15వ ఆర్థిక సంఘం నిధులలో జగదాంబ తండా గ్రామపంచాయతీకి తప్పకుండా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపిడిఒ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రవి నాయక్, వాగ్య నాయక్, లాల్సింగ్ నాయక్, గంగారాం, ఉపసర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు మంజుల, మహిపాల్, మోహన్, వినోద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధిపై స్పష్టమైన హామీ రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## పిడిఎస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

సిరికొండలో పోస్టర్ ఆవిష్కరణ




నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 29 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలోని మోడల్ జూనియర్ కళాశాలలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ సోమవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న ఈ మహాసభలు ప్రజా సమస్యలపై చర్చకు వేదికగా నిలుస్తాయని, విద్యార్థులు, యువత, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపై అవగాహన పెంపొందించుకునేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రత్యేకంగా విద్యార్థులు ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా సమాజంలో మార్పుకు బాట వేయవచ్చని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రాష్ట్ర మహాసభలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ మండల అధ్యక్షుడు మారుపాక రాజేష్, ప్రకాశ్, కార్తీక్ గౌడ్, విష్ణు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురోహిత వైదిక రత్న అవార్డు ప్రదానం



సదాశివనగర్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పురోహితుడు జంగం బానురాజును ఉత్తమ పురోహిత వైదిక రత్న అవార్డు వరించింది. వైదిక సంప్రదాయాలను కట్టుదిట్టంగా పాటిస్తూ, పూజలు–వ్రతాలు–హోమాలు తదితర కర్మకాండలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ సమాజానికి విశిష్ట సేవలందించినందుకు 2022లో స్టేట్ అండ్ ఇంటర్ స్టేట్ లెవెల్ వీరశైవ అర్చక పురోహిత అగమ ఐదవ వర్క్ షాప్ బెంగళూరులో సర్టిఫికెట్ నూతన శాల విగ్ర విస్తాపన సర్టిఫికెట్ శాస్త్ర సారథి ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. ఈ అవార్డు గ్రామానికె గర్వకారణం అని స్థానికులు పేర్కొన్నారు. జంగం బానురాజు యువతకు వైదిక విద్యపై అవగాహన కల్పిస్తూ, సంస్కృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు.

## నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్‌పై రైతులకు అవగాహన

- మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి



సదాశివనగర్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) గ్రామీణ రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం, మట్టి ఆరోగ్యాన్ని పరిరక్షించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (NMNF) పథకం పై రైతులకు అవగాహన కల్పించేందుకు సదాశివ నగర్ మండలంలోని లింగంపల్లి రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని మండల వ్యవసాయ అధికారి కే. ప్రజాపతి తెలిపారు.ఈ సమావేశంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ వనరుల ఆధారిత వ్యవసాయం చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ముఖ్యంగా సహజ వ్యవసాయ విధానాలు, జీవామృతం మరియు ఘనజీవామృతం తయారీ విధానాలు, దేశీ ఆవుల ప్రాముఖ్యత, మట్టిలో సూక్ష్మజీవుల పాత్ర, పంట వ్యయాలు తగ్గించి లాభాలు పెంచుకునే మార్గాలు వంటి అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ గాయత్రి, గ్రామ సర్పంచ్ టీ.లావణ్య-రమేష్, ఉప సర్పంచ్ ఎడ్ల గంగారాం, వార్డ్ సభ్యులు టి. రమేష్ కృషి సఖీలు,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 91 దరఖాస్తులు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 29. (ప్రజాజ్యోతి) ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి 91 దరఖాస్తులు వచ్చాయని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి ఆయా శాఖలకు సంబంధించిన వివిధ రకాల సమస్యల పరిష్కారానికి అధికారులకు అర్జీలను ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ విక్టర్, సంబంధిత ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గడ్కోల్‌లో అభివృద్ధి పనులకు నూతన పాలకవర్గం శ్రీకారం

- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు



నిజామాబాద్ రూరల్ : డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ అభివృద్ధికి పటిష్టమైన చర్యలు చేపడుతోంది. ఎన్నికల అనంతరం తొలి అడుగుగా సోమవారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంది.గ్రామంలోని తాళ్ల గుండు (ఎల్లమ్మ టెంపుల్) కాలనీలో గత మూడు దశాబ్దాలుగా తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీవాసుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని, నూతన పాలకవర్గం వెంటనే స్పందించింది. కాలనీలో తాగునీటి అవసరాల కోసం బోర్లను ఏర్పాటు చేయించి ప్రజలకు ఉపశమనం కలిగించింది. అలాగే గ్రామంలోని ఎస్సీ కాలనీలో కూడా నీటి కొరత తీవ్రంగా ఉందని తెలుసుకుని అక్కడ మరో బోరును ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను మాటలకే పరిమితం చేయకుండా కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలో అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకొని, ప్రజల మౌలిక అవసరాలకు మొదట ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా తాగునీరు వంటి అత్యవసర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి తక్షణమే పరిష్కారం చూపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామ స్థాయి నుంచి అభివృద్ధిని ప్రారంభించడమే ప్రభుత్వ విధానమని వారు స్పష్టం చేశారు. గడ్కోల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు పాలకవర్గం సమిష్టిగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద్ర లత శంకర్, ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు పాప గంగారెడ్డి, తలారి హేమంత్, కొమ్మేటి గంగాధర్, అఖిల్ యాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్ల లింబయ్య, కామారెడ్డి సంతోష్, చిన్న కొండయ్య, మాచర్ల రమేష్ రెడ్డి, జే భాస్కర్, గడీల శ్రీనివాస్, గవాస్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది సెక్రటరీ మక్దుం, సాయిలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభం కావడంతో ప్రజల్లో నూతన ఆశలు చిగురిస్తున్నాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. నూతన పాలకవర్గం తీసుకుంటున్న నిర్ణయాలు గడ్కోల్ గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని వారు పేర్కొన్నారు.

## చైనా మాంజా తయారీదారులు, విక్రయదారులకు పోలీస్ హెచ్చరిక

- ప్రాణహాని కలిగితే హత్య కేసు నమోదు - పోలీస్ కమిషనర్




నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 29 (ప్రజా జ్యోతి) చైనా మాంజా వినియోగం వల్ల ప్రజలకు, జంతువులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని, దీనివల్ల ఎవరైనా వ్యక్తులకు ప్రాణహాని కలిగితే సంబంధిత వారిపై హత్య నేరం క్రింద కేసు నమోదు చేయబడుతుందని నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.ఇందుమూలంగా నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల ప్రజలకు పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు. చైనా మాంజా వాడకం వల్ల పక్షులు, జంతువులతో పాటు ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.చైనా మాంజాను నిల్వ ఉంచిన, తయారు చేసిన, విక్రయించిన, లేదా విక్రయానికి ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య స్పష్టం చేశారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కు చైనా మాంజా తరలించినట్లు పోలీసులకు సమాచారం అందినట్లు వెల్లడించారు.ఎవరైనా చైనా మాంజా తమ వద్ద ఉంచుకున్నట్లయితే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని, లేదా నిబంధనల ప్రకారం నాశనం చేయాలని సూచించారు. బయట పడేసిన చైనా మాంజా ప్రజలకు, జంతువులకు మరింత ప్రమాదాన్ని కలిగించే అవకాశం ఉందని హెచ్చరించారు.అదేవిధంగా చైనా మాంజా విక్రయించిన వ్యక్తి ద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే, విక్రయదారుడిని కూడా ఆ కేసులో నిందితుడిగా పరిగణించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాబట్టి నిషేధిత చైనా మాంజాతో ఎలాంటి సంబంధం పెట్టుకోకూడదని ప్రజలకు సూచించారు.ఎవరైనా చైనా మాంజా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసినట్లయితే తమ సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, లేదా డయల్ 100 కు కాల్ చేయాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ భరోసా ఇచ్చారు.

## గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా హుస్సేన్ నగర్ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం





నిజామాబాద్ రూరల్: ఆగష్టు, 29 (ప్రజా జ్యోతి) గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కూడిన గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామంలో కార్యాచరణను ప్రారంభించింది. ఎన్నికల అనంతరం తొలిసారిగా గ్రామంలోని ప్రధాన సమస్యలపై సమగ్రంగా చర్చించి, ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించామని పాలకవర్గ సభ్యులు తెలిపారు.గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, అంతర్గత రహదారుల దుస్థితి, పారిశుధ్య లోపాలు, వీధి దీపాల మరమ్మతులు, పాఠశాలలు–అంగన్‌వాడీ కేంద్రాల మౌలిక వసతుల కొరత వంటి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు హుస్సేన్ నగర్ గ్రామ సర్పంచ్ జిల్లా మల్లేష్ యాదవ్ వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడతామని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. ఉపసర్పంచ్ రావుట్ల రమేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. గ్రామసభల ద్వారా ప్రజల నుంచి నేరుగా సూచనలు తీసుకొని, వాటిని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వార్డు సభ్యులు తమ తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను సమావేశంలో ప్రస్తావిస్తూ, రోడ్లు, కాలువలు, పారిశుధ్య పనులకు తక్షణమే చర్యలు అవసరమని సూచించారు. నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చూస్తామని, అర్హులెవరికీ అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.గ్రామపంచాయతీ పాలకవర్గం చేపట్టిన ఈ తొలి అడుగుతో గ్రామంలో అభివృద్ధిపై ఆశలు పెరిగాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపిస్తేనే నిజమైన మార్పు వస్తుందన్న నమ్మకాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## సిరికొండ మండలంలో జెడ్పిటిసి–ఎంపిటిసి ఎన్నికల హడావుడి

- గ్రామస్థాయి రాజకీయాల్లో పెరుగుతున్న ఉత్కంఠ

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 29 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోరాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో రాజకీయ వాతావరణం రోజురోజుకీ వేడెక్కుతోంది. సోమవారం అసెంబ్లీ ప్రారంభమవడంతో ముగింపు వరకు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు రావచ్చని ఊహగాలతో ఉన్నారు. ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలు ముగియడంతో, ఆ ఫలితాలను ఆధారంగా చేసుకొని మండలవ్యాప్తంగా రాజకీయ పార్టీల కదలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.సిరికొండ మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ కార్యకర్తల సమావేశాలు, నాయకుల చర్చలు జోరుగా సాగుతున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎవరు గెలిచారు? ఎవరి ప్రభావం పెరిగింది? అనే అంశాలపై విశ్లేషణలు చేస్తూ, జెడ్పిటిసి–ఎంపిటిసి స్థానాలపై గెలుపు అవకాశాలను పార్టీలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టాయి.జెడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలు జిల్లా పాలనలో కీలకమైనవిగా ఉండటంతో, సిరికొండ మండలానికి చెందిన ప్రజాప్రతినిధుల పాత్ర మరింత ప్రాధాన్యం సంతరించుకోనుంది. మండలంలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపు, రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై నిర్ణయాల్లో వీరి పాత్ర కీలకమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.ఈసారి స్వతంత్ర అభ్యర్థుల పాత్ర కూడా సిరికొండ మండలంలో ఆసక్తికరంగా మారే అవకాశం ఉందని సమాచారం. స్థానికంగా మంచి పట్టున్న కొందరు నాయకులు స్వతంత్రంగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారని, ఇది ప్రధాన పార్టీల అభ్యర్థులకు గట్టి సవాలుగా మారవచ్చని అంచనా వేస్తున్నారు.ఇక ప్రజలు మాత్రం మండల అభివృద్ధి, గ్రామాల సమస్యలపై దృష్టి సారించే నాయకులకే మద్దతు ఇవ్వాలని భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకులు కాకుండా, ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారినే ఎన్నుకోవాలన్న అభిప్రాయం గ్రామాల్లో వినిపిస్తోంది.మొత్తంగా నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో జరగబోయే జెడ్పిటిసి–ఎంపిటిసి ఎన్నికలు స్థానిక రాజకీయాల దిశను నిర్ణయించే కీలకంగా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తుక్కోజివాడి పాలకవర్గానికి ఘనంగా సన్మానం



సదాశివనగర్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలోని తుక్కోజివాడి పాలకవర్గానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

### రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో

## గాంధారి క్రీడాకారుడి ఘన విజయం



గాంధారి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)రాష్ట్ర స్థాయి శివాజీ మహారాజ్ బాక్సింగ్ ఆహ్వానిత పోటీల్లో గాంధారి మండల కేంద్రానికి చెందిన అర్జున్ గజానంద్ దేశముఖ్ బంగారు పతకం సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచినట్లు మాజీ జెడ్పీటీసీ హరలే తానాజీ రావు తెలిపారు.ఈ పోటీలు ఈ నెల 28వ తేదీ నుంచి హైదరాబాద్ నగరంలోని పూల్ బాగ్ చమన్ జీహెచ్ఎంసీ క్రీడామైదానంలో నిర్వహించగా, వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న ప్రతిభావంతుల మధ్య జరిగిన పోటీల్లో అర్జున్ అద్భుత ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం అర్జున్ కోచ్ భవానీ ప్రసాద్ వద్ద ప్రత్యేక శిక్షణ పొందుతూ రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు సాధిస్తున్నాడని తెలిపారు. అలాగే, గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న అర్జున్, చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నాడని ప్రశంసించారు.అర్జున్ సాధించిన ఈ విజయం గాంధారి మండలానికి మరింత కీర్తి తీసుకువచ్చిందని పలువురు అభినందనలు తెలిపారు.

# ఫిలదేల్ఫియా చర్చిలో పేదల సంక్షేమానికి చేయూత

- లయన్ బుద్ద భాగ్యరాజ్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ
- ఫాస్టర్ బెన్నీ శ్రీలత ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు



తుప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 29 తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పోతరాజుపల్లి పెంతెకోస్తు ఫిలదేల్ఫియా ప్రార్ధనా మందిరంలో సోమవారం ఉదయం నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫాస్టర్ బెన్నీ శ్రీలత ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో చేపట్టారు.మాజీ సర్పంచ్, లీడర్‌షిప్ చైర్మన్ లయన్ బుద్ద భాగ్యరాజ్ సహకారంతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం ద్వారా అనేక పేద కుటుంబాలకు అవసరమైన సరుకులు అందజేశారు. పంపిణీ కార్యక్రమానికి ముందు బుద్ద భాగ్యరాజ్ దంపతుల కోసం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాస్టర్ బెన్నీ శ్రీలత మాట్లాడుతూ, సమాజ సేవలో నిరంతరం ముందుండే లయన్ బుద్ద భాగ్యరాజ్ ఆయురారోగ్యాలతో, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెంది భవిష్యత్తులో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, తిరుపతి, ప్రముఖ రాజకీయ నాయకులు, మాజీ సర్పంచ్‌లు,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారాని కోసం

ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి ) ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోనీ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి పిర్యాదులు స్వీకరించారు. ఈ రోజు మొత్తం 64 పిర్యాదులు స్వీకరించారు. అందులో భూ భారతి 21,ఇందిరమ్మ ఇండ్లు 11, పెన్షన్ 12,ఇతర 20 దరఖాస్తులు సమర్పించారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాస రావు డిఆర్ఓ భుజంగరావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల మంజూరు చేయాలి

- సర్పంచుల సంఘం రాష్ట్ర జేఏసీ కార్యదర్శి బొడ్డు నరసింహులు యాదవ్
- ఛలో అసెంబ్లీ కి వెళ్లే మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



తొగుట, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): మాజీ సర్పంచులకు చెందిన పెండింగులో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర జేఏసీ కార్యదర్శి బొడ్డు నరసింహులు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మాజీ సర్పంచ్ లకు రావాల్సిన బిల్లులను మంజూరు చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా సోమవారం ఉదయం తొగుట మండలంలోని మాజీ సర్పంచులు బొడ్డు నర్సింలు, చిక్కుడు చంద్రంలను తొగుట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ అసెంబ్లీకి వెళ్లే మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనెలా ఒత్తిడి తేవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా మాజీ సర్పంచ్ లు ప్రభుత్వ పథకాలు అమలు చేసిన విషయంలో ప్రభుత్వం ఆ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో మనస్థాపానికి గురై సర్పంచులు చలో అసెంబ్లీ బాటబట్టి అసెంబ్లీ ముట్టడికి చేరుకుంటున్నారని, కొంత మంది సర్పంచులను హైదరాబాద్ కు చేరుకోకుండా వివిధ మండలాల్లో పోలీసులు అర్ధరాత్రి మాజీ సర్పంచులను అరెస్టు చేయడం అన్యాయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులు చేసి దేశానికి ఆదర్శంగా గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దారని, అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతుంటే ప్రభుత్వం కనీసం పెండింగ్ బిల్లులపై షష్టత ఇవ్వక పోగా ప్రభుత్వం గుర్తు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో తాజా మాజీ సర్పంచుల పై కక్ష సాధింపు ఎందుకోసమని ప్రశ్నించారు.

# రసులాబాద్ గ్రామ అభివృద్ధికి సర్పంచ్ అనూష గౌడ్ కార్యాచరణ





కొమురవెల్లి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):-ప్రజా జ్యోతి మండలంలోని రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. గ్రామంలో నివసిస్తున్న మొహమ్మద్ జానీ మియా ఇటీవల మృతి చెందడంతో, ఆయనకు వస్తున్న పించన్‌ను ఆయన భార్య గోరేబికి మంజూరు చేయాలని పంచాయతీ కార్యదర్శికి సర్పంచ్ సూచించారు.గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రతి గల్లీని పరిశీలిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా పనిచేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని పగిలిపోయిన డ్రైనేజీ మాన్యువల్స్‌ను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే వీధి దీపాలను పరిశీలించి, లేని ప్రాంతాల్లో వెంటనే కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.నర్సరీ క్రీడా ప్రాంగణం చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని కూడా నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలు, ఉపసర్పంచ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు మల్లేశం, బౌధూర్, మంజుల, లక్ష్మి, గ్రామ ప్రజలు శ్రీనివాస్, మహిపాల్, గ్రామ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య నుంచి రైస్ మిల్లును తొలగించాలి

- బందారం గ్రామస్తుల విజ్ఞప్తి

కొండపాక, డిసెంబరు 29 (ప్రజా జ్యోతి ):-జనావాసాల మధ్య రైస్ మిల్ ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే దానిని తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కొండపాక మండలం బందారం గ్రామానికి చెందిన పలువురు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. సుమారు 30 సంవత్సరాల క్రితం చిన్న గిర్నిగా ప్రారంభించి ఇప్పుడు అది పెద్ద రైస్ మిల్లు గా మారిందని ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగిస్తూ ప్రజలు నివసిస్తున్న మధ్యలో రైస్ మిల్లు నిర్వహిస్తున్నారని దానివల్ల దుమ్ము దూళి ఇళ్లలోకి రావడంతో శ్వాస కోశ వ్యాధులకు గురై అనారోగ్యాల పాలవుతున్నామని పేర్కొన్నారు. గతంలో పలుమార్లు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదని వెంటనే రైస్ మిల్లు మూసివేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్తులు కోరారు.

# కొండాపూర్ టిజి ఐఐసిలో జోరుగా అక్రమం మట్టి రవాణా

మట్టి -అక్రమ రవాణాను పట్టించుకోని అధికారులు







మనోహరాబాద్ డిసెంబర్, 20 ( ప్రజా జ్యోతి ) మండలంలోని కొండాపూర్ టీఎస్ ఐఐసీ పరిశ్రమలలో జోరుగా మట్టి అక్రమ రవాణా కొనసాగుతుంది. ఆదివారం అధికారులు అందుబాటులో లేని సమయంలో పెద్ద ఎత్తున క్రమ మట్టి రవాణాను కొనసాగిస్తున్నారు పట్టపగలే అక్రమ మట్టి మాఫియా పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తుండడం గమనార్హం. మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వం టీఎస్ఐ ఐ సి ద్వారా పరిశ్రమలకు భూములను కేటాయించారు. పరిశ్రమలలో మట్టి తరలింపుకు మైనింగ్ శాఖ నుండి అనుమతులను తీసుకోవాల్సి ఉంటుంది. కానీ మట్టి మాఫియాకు అదేమీ పట్టకుండా ప్రతినిత్యం మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. పట్టపగలే కొండాపూర్ టీఎస్ఐ ఐ సి లో యదేచ్చగా టిప్పర్ల ద్వారా పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారు. టి ఎస్ ఐ ఐ సి కి కేటాయించిన భూములలో నుండి మట్టి మాఫియా అక్రమంగా మట్టిని తరలిస్తుంది. అక్రమంగా మట్టిని తరలిస్తున్నప్పటికీ టి.ఎస్.ఐ. ఐ సి అధికారులు కానీ. రెవెన్యూ అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో మట్టి మాఫియా మీ మితిమీరి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అక్రమ మట్టి తరలింపు పై చర్యలు తీసుకుంటాం టీఎస్ఐఐసీ కమిషనర్ దినేష్. కొండాపూర్ పిఎస్ఐ ఐ సి కి చెందిన భూముల నుండి అక్రమంగా పర మట్టిని తరలిస్తున్నట్టు వచ్చిన ఫిర్యాదు పై టీఎస్ ఐఐసి కమిషనర్ దినేష్ స్పందించారు. మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాద మరణాలు 29 శాతం తగ్గుదల

- డీడీ కేసులు, గేమింగ్ యాక్ట్ కేసుల్లో కఠిన చర్యలు - డయల్—100 స్పందన సమయం గణనీయంగా మెరుగుదల - మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు








మెదక్(ప్రజాజ్యోతి,)2025 సంవత్సరంలో మెదక్ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాద మరణాలు సుమారు 29 శాతం తగ్గినట్లు జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు వెల్లడించారు. సోమవారం జిల్లా కార్యాలయంలో ఎస్పీ వివరిస్తూ అలాగే ఆర్థిక లాభం కోసం జరిగిన దోపిడీలు, ఆస్తి వివాదాల నేపథ్యంలో జరిగిన హత్యలు, రాత్రి సమయాల్లో ఇళ్లలో జరిగిన దొంగతనాలు, చైన్ స్నాచింగ్, మోసాలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు 2024 సంవత్సరంతో పోల్చితే 2025లో గణనీయంగా తగ్గినట్లు తెలిపారు.ఈ విజయాలు సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా చర్యలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, అలాగే వివిధ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం వల్ల సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. నిరంతర పర్యవేక్షణ, పోలీసుల దృశ్యమానత పెంపు, ప్రజల భాగస్వామ్యంతో కూడిన కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యక్రమాల ద్వారా నేరాల గుర్తింపు, విచారణ, స్పందన మరింత బలపడిందని తెలిపారు. ఫలితంగా ప్రజా భద్రత మెరుగుపడి, పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని చెప్పారు.2024 తో పోల్చితే 2025లో రోడ్డు ప్రమాదాలు 29 శాతం తగ్గుదల నమోదు కావడం సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 2 గంటల పాటు వాహన తనిఖీలు చేయడం వలనే రోడ్డు ప్రమాద మరణాలు ఘననీయంగా తగ్గిందని స్పష్టం చేశారు.అలాగే 2024తో 6500 కేసులు నమోదు చేయగా 2025 సంవత్సరంలో మొత్తం 11,800 డీడీ (డీడీ) కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

**గేమింగ్ యాక్ట్ కేసుల వివరాలు:**

2024 సంవత్సరంలో గేమింగ్ యాక్ట్ కింద 38 కేసులు నమోదు కాగా, 265 మంది అరెస్టు చేయడం జరిగిదని, రూ.9 లక్షల 70 వేల నగదు సీజ్ చేయడం జరిగింది.2025 సంవత్సరంలో గేమింగ్ యాక్ట్ కింద 73 కేసులు నమోదు కాగా, 472 మంది అరెస్టు చేయడం జరిగి, రూ.18 లక్షల 18 వేల నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

**డయల్ 100 కాల్స్ వివరాలు:**

2024 సంవత్సరంలో డయల్—100కు సుమారు 38,000 కాల్స్ రాగా, సగటు స్పందన సమయం 8 నిమిషాలుగా ఉండేదని తెలిపారు.2025 సంవత్సరంలో 37,872 కాల్స్ అందగా, సగటు స్పందన సమయం 4.33 నిమిషాలకు తగ్గిందని వెల్లడించారు.అలాగే గ్రామపంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో కీలక పాత్ర పోషించామని, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని వెల్లడించారు.ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేసినప్పుడే శాంతియుత, సురక్షిత సమాజం సాధ్యమవుతుందని పేర్కొంటూ, ఏ చిన్న సమాచారం అయినా పోలీసులకు అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి
- జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- సీసీ కెమెరాలతో చట్ట వ్యతిరేక చర్యలపై ప్రత్యేక నిఘా
- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు





మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 29: నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, సూచించారు. ప్రమాదాలకు దూరంగా ఉండేందుకు పిల్లలు, పెద్దలు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే వేడుకలు జరుపుకోవాలని, పోలీసు శాఖ జారీ చేసిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచే జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తుందని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని పేర్కొన్నారు.ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా చట్ట వ్యతిరేక చర్యలను గుర్తించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నాన్—బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.డిసెంబర్ 31 రాత్రి ఎలాంటి ఆర్గనైజ్డ్ వేడుకలకు పోలీసు అనుమతి లేదని, టపాసులు మరియు డీజేలు పూర్తిగా నిషేధమని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం, మైనర్లకు మద్యం విక్రయించడం నేరమని తెలిపారు.రహదారులు బ్లాక్ చేయడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం, వీధి దీపాలు ధ్వంసం చేయడం, నిషేధిత డ్రగ్స్, గంజా వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మద్యం దుకాణాలు నిర్ణీత సమయాల్లోనే మూసివేయాలని, బహిరంగ ప్రదేశాలు మరియు ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏ కార్యక్రమం నిర్వహించినా ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు.న్యూ ఇయర్ ఆఫర్ల పేరిట సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున, ఆన్లైన్‌లో అపరిచితులకు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దని ప్రజలను హెచ్చరించారు.నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్పష్టం చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసు అధికారులను లేదా డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

# అర్ధరాత్రి నాలుగు దుకాణాల్లో భారీ చోరీ

- సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలు



కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 29 : కొల్చారం మండలంలోని వ్యాపార కేంద్రమైన దుంపలకుంట చౌరస్తాలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు నాలుగు దుకాణాల షట్టర్ తాళాలు పగలగొట్టి రూ.రెండున్నర లక్షల రూపాయలు నగదుతో పాటు ఇతర బంగారు వెండి వస్తువులు, 5 సెల్ ఫోన్లు, దుస్తులు ఎత్తుకెళ్లారు. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దుంపలకుంట చౌరస్తాలోని ఎనగండ్లకు చెందిన జంగం జగదీష్ కిరాణం దుకాణం షట్టర్ తాళాలు పగలగొట్టి తెరిచి కౌంటర్ లో దాచిన రూ.లక్షన్నర నగదుతో పాటు ఇతర వస్తువులు దోచుకెళ్లారు.ఎదురుగా ఉన్న రంగంపేట కు చెందిన నవీన్ గౌడ్ సెల్ ఫోన్ దుకాణంలో 5 టచ్ సెల్ ఫోన్లు బంగారు, వెండి లాకెట్లు దోచుకెళ్లారు. పక్కనే ఉన్న మెడికల్ దుకాణంలో 20వేల నగదు తో పాటు వెండి లాకెట్ తో కూడిన కరుంగళీ మాల ను, పక్కనే ఉన్న బట్టల దుకాణంలో బట్టలతోపాటు నగదును దోచుకెళ్లారు. సోమవారం ఉదయం వచ్చేసరికి నాలుగు దుకాణాల తాళాలు పగలగొట్టి ఉండడంతో బాధితులు లబోదిబో అంటూ ఏడుస్తూ కొల్చారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

**సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలు..**

దుంపలకుంటలో చోరీకి పాల్పడిన మెడికల్ దుకాణంలో ఉన్న సీసీ కెమెరాలు మంకీ క్యాప్ తో ధరించిన ఒక వ్యక్తి లోపలికి ప్రవేశించి కౌంటర్ తాళాలు పగలగొట్టి అందులో ఉన్న నగదు తో పాటు కరుంగళీ మాల తీసుకొని తన మెడలో వేసుకున్న దృశ్యం రికార్డు అయింది. ఆ వ్యక్తి మంకీ క్యాప్ ధరించడంతో స్థానికులు గుర్తించలేక పోతున్నారు. తరచూ దుంపలకుంట చౌరస్తాలో దొంగతనాలు జరుగుతుండడం పై దుకాణం దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పాఠాలు చెప్పేవారు లేక విద్యార్థుల ఎదురుచూపులు!

- ఆంగ్లంలో బోధిస్తున్న ఓ ఉపాధ్యాయుడు
- ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్లడమే కారణం
- పొంతనలేని సమాధానం చెప్పిన విద్యాశాఖ అధికారి
- స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్



**తాండూరు డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన విధానం అస్తవ్యస్తంగా మారింది. తాండూరు మండలం కోనాపూర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు సెలవు పై వెళ్ళాడు. దీంతో ప్రత్యమ్నయంగా మరో ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయాల్సిన స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్, మండల విద్యాధికారి నిర్లక్ష్యం కారణంగా ఉపాధ్యాయుడు వస్తాడనే నమ్మకంతో అక్కడి విద్యార్థులు ఎదురుచూస్తూ కూర్చున్న దృశ్యం కనిపించింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన కొన్ని పేద కుటుంబాలు తమ పిల్లలను ఎలాగైనా చదివించాలనే పట్టుదలతో స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యానికి తూట్లు పడుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. తాండూరు మండలం కోనాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు చదువుతున్నారు. వీరికి విద్యాబుద్ధులు (పాఠాలు బోధించడం) కోసం ఒక ఉపాధ్యాయుడిని విద్యాశాఖ నియమించింది. ఉన్న ఒక ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్లడంతో ఆ పాఠశాలలకు ప్రత్యామ్నయంగా ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయడంలో విద్యాశాఖ అధికారులు (మండల విద్యాధికారి, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్)లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విద్యార్థులు ఖాళీగానే కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. అదేవిధంగా చెన్గేస్ పూర్ గ్రామములో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహించగా ఓ ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్ళాడు. దీంతో అక్కడ ఉన్న ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఆంగ్లంలో బోధన విధానం కొనసాగించడం కనిపించింది. రెండు పాఠశాలలో కూడా ఓవైపు విద్య విద్యార్థులు చక్కని పాఠాలు వింటుంటే మరో పాఠశాలలో మాత్రం ఉపాధ్యాయుడి కోసం సాయంత్రం దాకా ఎదురుచూపులే కనిపించాయి. ఇలాగైతే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యపై ఏ విధమైన నమ్మకం ఉంటుందో అర్థం అవుతుందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శివకుమార్, మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ లను వివరణ కోరగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను చెన్గేష్ పూర్ ప్రాథమిక పాఠశాలకు తీసుకెళ్లాలని చెప్పినట్లు గుర్తు చేశారు. ఇద్దరు అధికారుల తీరు మాత్రం విద్యార్థుల పట్ల చూపిన నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనిపించింది.



# ప్రభుత్వ భవనాలకు ఆధాని రంగులు

- ప్రధాన ముఖ ద్వారాలకు ఆదాని పేరుతో హల్చల్ - విద్యావేత్తలు,రాజకీయ నేతల విమర్శలు




**తాండూరు డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** గతంలో ప్రభుత్వం నిర్మించిన భవనలకు ఆధాని సిమెంటు యాజమాన్యం స్వచ్ఛంద సంస్థ ముసుగులో రంగులు వేసి ప్రభుత్వ భవనాల పై ఆదని సిమెంట్ అని రాతలు ఏమిటని తాండూరు మాజీ ఎంపీపీ శరణు బసప్ప కంపెనీ నిర్వాహకులను ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరన్ కోట్ గ్రామ సమీపంలో కొనసాగుతున్న (పెన్నా సిమెంట్) ప్రస్తుతం ఆదాని సిమెంట్ కర్మాగారం యాజమాన్యం ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు పలు భవనాలకు రంగులు వేశారని చెప్పారు. సిమెంట్ కర్మాగారం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆదాని ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ప్రభుత్వ భవనాలకు కేవలం సున్నం రంగులు వేసి ప్రధాన ముఖ ద్వారానికి ఆదాని సిమెంట్ అని ఎలా రాస్తారని ప్రశ్నించారు. తాండూరు మండలం చంద్రవంచ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనానికి పాఠశాల అనే పేరుకు పక్కనే ఆదాని సిమెంట్ అని రాయడం ఎంతవరకు సమంజసం అని గుర్తు చేశారు. ఆ పాఠశాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాకుండా ఆదానీ పాఠశాలగా కనిపిస్తుందన్నారు. ఇప్పటివరకు ఎన్నో సిమెంట్ కర్మ గారాలు పలు విధాలుగా సహాయం అందించినప్పటికీ ఇలాంటి వ్యవహారం ఎప్పుడు చేయలేదని చెప్పారు. కేవలం సున్నం, రంగులు వేసి ఆదాని సిమెంట్ అని రాయడం ఎంతవరకు సబబు అన్నారు.



అవసరమనుకుంటే ప్రభుత్వ భవనాలకు బదులుగా ఆదాని సిమెంట్ కర్మగారం ద్వారా నిధులు విడుదల చేసి నూతన భవనాలు నిర్మించి శిలాఫలకం పై రాసుకోవాలన్నారు.

## ఓ మైనర్ బాలికపై ఇద్దరు అగంతకుల దాడి!

- ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన పట్టణ పోలీసులు? - మరో వ్యక్తి పరారైనట్లు సమాచారం

**తాండూరు డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికపై ఇద్దరు అగంతకులు దాడికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఒంటరిగా ఉన్న ఓ బాలికపై కన్నేసిన ఓ అగంతకుడు తన స్నేహితుడికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న ఆ వ్యక్తితో కలిసి బాలికపై దాడికి పాల్పడినట్లు సమాచారం. బాలికను ఓ తాడుతో బంధించి దాడి చేసే క్రమంలో బాలిక చేసిన కేకలతో చుట్టుపక్కల పొలాల వద్ద ఉన్న కొందరు స్పందించి ఏమిటని బిగ్గరగా అరవడంతో ఆ బాలికను వదిలి ఓ వ్యక్తి అక్కడి నుంచి పరారు కాగా మరో వ్యక్తిని పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. ఇట్టి విషయంపై పట్టణ పోలీసులు మాత్రం ఎలాంటి ప్రకటన చేయలేదు.

## పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి) :** ఎచ్ ఎమ్ టి ఖాళీ స్థలంలో బస్సు డిపో మరియు ప్రభుత్వం స్పెషలిటీ ఆసుపత్రి ఏర్పాటు చెయ్యాలని కోరుతూ నేడు జగతగిరిగుట్ట సిపిఐ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది.ఈ రిలే నిరాహార దీక్షలో సిపిఐ రాష్ట్ర సభ్యులు ఏసురత్నం, ఇమామ్ లకు దండలు వేసి దీక్షను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ ఎమ్ టి ఖాళీ స్థలంలో బస్సు డిపో ఆసుపత్రి నిర్మాణం చేస్తామని అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి కాంగ్రెస్ ఇక్కడి ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఓట్లు వెయ్యించుకొని గెలిచి ఇప్పుడు వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదని వాటిని సాదించుకోవడం కోసం సిపిఐ గా అనేక సార్లు ధర్నాలు, దీక్షలు,మంత్రి ని కలవడం జరిగిందని ఆసుపత్రి కోసం 25 ఎకరాలు సాధించుకున్నామని, సాధించిన వాటిని కూడా పట్టించుకోక పోవడం దారుణమాని ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు సిపిఐ తో కలిసి పోరాటాలు చెయ్యాలని కోరారు.ఈ నిరాహార దీక్షలకు స్థానికులు తమ మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యదర్శి స్వామి,సహాయం కార్యదర్శులు హరినాథ్,రాములు,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి సహాదేవ్ రెడ్డి,యువజన సంఘం అధ్యక్షులు సంతోష్,ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ చారీ,సిపిఐ నాయకులు నగేష్ చారీ, బాబు,నారాయణ మేస్త్రి,నర్సయ్య,మహముద తదితరులు పాల్గొన్నారు.



## బైక్ ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

**పరిగి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** వాసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ చేకూరి సుభానయ్య (42) రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన సోమవారం మధ్యాహ్నం జరిగింది. ఆటో డ్రైవర్గా పనిచేస్తున్న సుభానయ్య మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో పరిగి పట్టణంలోని బసిరెడ్డిపల్లి గ్రామ ఆటో స్టాండ్ వద్ద తన ఆటోను నిలిపి రోడ్డు దాటుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సమయంలో బస్టాండ్ వైపు నుంచి అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన టీఎస్ 34 కె 2552 నంబర్ మోటార్ సైకిల్ సుభానయ్యను ఢీకొట్టింది. దీంతో ఆయన రోడ్డుపై పడిపోవడంతో తల వెనుక భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే సుభానయ్యను చికిత్స నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యులు మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేయగా, వికారాబాద్కు తరలిస్తుండగా మార్గమధ్యలో సుభానయ్య మృతి చెందారు. ఈ ఘటనపై మృతుని భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పరిగి పోలీస్ స్టేషన్ ఎసెచ్ఒ తెలిపారు.

## విద్యుత్ బకాయి సమస్యపై కూన శ్రీశైలం గౌడ్ కలిసిన రాజీ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లో నీటి సరఫరాకు వాడుతున్న మోటార్ల బిల్లు బకాయి ఉన్నందున విద్యుత్ అధికారులు మోటర్ కనెక్షన్ కట్ చేస్తామని కాలనీ వాసులకి చెప్పడం జరిగింది. ఈ విషయం కాలనీవాసులు అందరూ కలిసి షాపూర్ నగర్ లోని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలపడం జరిగింది. గతంలో ఉన్న కమిటీ ప్రతి ఇంటి నుండి వసూలు చేసిన పైసలు విద్యుత్ డిపార్ట్మెంట్ వారికి కట్టలేదని అందుచేత కరెంట్ బిల్లు బకాయి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దీనిపై విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప అధ్యక్షుడు అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి గౌడ్, వంగ పరశురాములు, వైకుంఠం, సంధ్య, మాధవి రెడ్డి, ఎండి రంజాన్, అనూష, అనిత, మమత, జిలాని, ఇస్మాయిల్, జహీర్, రాజేశం మరియు కమిటీ వారు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కొంపల్లి జెడ్పీహెచ్ఎస్

# విద్యార్థులకు విద్య అభివృద్ధికి సీడీకే చేయూత

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** ఆటోమొబైల్ రిటైల్ సాఫ్ట్వేర్లో ముందున్న సంస్థ సీడీకే,ఇటీవల కొంపల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో సంభాషించింది.ఈ సందర్భంగా,సీడీకే ఉద్యోగులు అణగారిన వర్గాల పిల్లలతో కలిసి మాట్లాడారు...500కు పైగా అమ్మాయిలకు పరిశుభ్రతా కిట్లు, ప్రతి విద్యార్థికి 325 స్కూల్ కిట్లను పంపిణీ చేశారు.యువ విద్యార్థులతో కొంత సమయం గడిపారు.ఈ సందర్శన ద్వారా సీడీకే ఉద్యోగులు విద్యార్థులతో తమ సొంత అనుభవాలను పంచుకున్నారు. వారి భవిష్యత్తు లక్ష్యాలను నిర్ణయించుకోవడానికి వారిని ప్రోత్సహించారు.అత్యవసర వనరులను అందించడం ద్వారా,ఆశయాలను పెంపొందించడం ద్వారా,సీడీకే తాను సేవలు అందిస్తున్న కమ్యూనిటీలలో అర్థవంతమైన, శాశ్వత ప్రభావాన్ని సృష్టిస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంలో,కార్పొరేషన్లను వెనుకబడిన కమ్యూనిటీలతో అనుసంధానం చేసి,సామాజిక పరివర్తనను నడిపించే సంస్థ అయిన సేవా సహాయోగ్ భాగస్వామ్యంతో పుణె, హైదరాబాద్లలో 1,000 పరిశుభ్రతా కిట్లు, 1,000 స్కూల్ కిట్లను పంపిణీ చేస్తామని సీడీకే హామీ ఇచ్చింది.ఈ స్కూల్ కిట్లలో పాఠశాల బ్యాగులు, నోట్బుక్లు



మరియు స్టేషనరీ వంటి ముఖ్యమైన అభ్యాస సామగ్రి ఉన్నాయి,ఇవి విద్యా సంవత్సరం పొడవునా విద్యార్థులకు సహాయపడతాయి. జిల్లా పరిషత్ హైస్కూల్ కార్యక్రమంలో, 12 మంది సీడీకే వాలంటీర్లు ఈ కిట్లను పంపిణీ చేశారు, విద్యార్థులతో మాట్లాడారు... వారి వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. వారి భవిష్యత్తు కోసం లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. రుతుస్రావ ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడానికి, విద్యార్థినులకు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన పద్ధతుల గురించి అవగాహన కల్పించడానికి ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంభాషణలు సీడీకే, స్థానిక కమ్యూనిటీ మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడానికి, ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని, ఉమ్మడి సద్భావనను పెంచడానికి సహాయపడ్డాయి. భారతదేశంలో సీడీకే చేపట్టిన కమ్యూనిటీ కృషి కార్యక్రమాలలో విద్య, ఆరోగ్యం,పర్యావరణ అవగాహన కమ్యూనిటీ అభివృద్ధి వంటి రంగాలు ఉన్నాయి.ఇటీవల పాఠశాలలకు మద్దతు ఇచ్చింది. పర్యావరణ కార్యక్రమాలను నిర్వహించింది.స్థిరమైన కమ్యూనిటీ పురోగతిని పెంచడానికి స్థానిక సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది.ఆచరణాత్మక,కమ్యూనిటీ-స్థాయి మద్దతుపై దృష్టి సారించడం ద్వారా, సీడీకే సమ్మిళిత వృద్ధికి, సమానమైన అభ్యాస అవకాశాలకు తోడ్పడుతోంది.

## బూరుగుపల్లి పాఠశాలల్లో పలకలు నోట్ బుక్స్ దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి





**మోమిన్ పెట్ డిసెంబర్ 29( ప్రజా జ్యోతి) :** చౌటుప్పల్ ఏసిపి ( బురుగుపల్లి నివాసి )పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి బూరుగుపల్లి విద్యార్థులకు ఉచితంగా షు. స్పోర్ట్స్ డ్రెస్. పలకలను 40 మంది విద్యార్థులకు అందజేశారు. సోమవారం నాడు మోమిన్ పేట్ మండల పరిధిలోని బూరుగుపల్లి నూతన సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి తో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎన్నికల భాగంగా వరప్రసాద్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామి ప్రకారం పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫారం. మరియు శూస్ లు, శక్స్ మరియు స్లెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మన ఊరు మన సారు మధుసూధన్ రెడ్డి రావడం జరిగింది.ఏసీపీ మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బూట్లు స్పోర్ట్స్ డ్రెస్ లు స్లెట్ లు ఇవ్వడం జరిగింది. గ్రామస్తులందరూ కలిసిమెలిసి ఉండాలని ఎప్పుడూ సంతోషంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రజలలో కొంతసేపు కలిసి మెలిసి మాట్లాడారు.మధుసూధన్ రెడ్డి సార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు సార్ మన ఊరు తరపున నా తరపున విద్యార్థి విద్యార్థినుల తరపున ధన్యవాదాలుతెలిపారు. ఉప ర్పంచ్ ప్రభు దాస్. ప్రధానోపాధ్యాయులు వీరేశం. ఉపాధ్యాయురాలు ప్రమీల పంచాయితీ కార్యదర్శి రజిత గ్రామస్థులు విద్యార్థులు గ్రామస్తులందరూ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలోని మోమిన్ పేటలో పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ






**మోమిన్ పెట్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పెట్ మండల కేంద్రం నుండి మర్పల్లి వెళ్లి మార్గంలో 439 సర్వే నెంబర్లు ఓ ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేయ నున్న ఇంథనల్ కంపెనీని ఏర్పాటు చేయనున్న పరిశ్రమపై ప్రజల అభిప్రాయ సేకరించినందుకు ఉన్నతాధికారులు హాజరుకానున్నారని ఆమె తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణకు మోమిన్పేట్ గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాలు కూడా ప్రజాభిప్రాయ సేకరణ పాల్గొని తమ విషయాలను తెలుపగలరనీ చెప్పారు.

## తాండూరులో గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

- రూ 52 వేల విలువగల ఎండు గంజాయి స్వాధీనం
- ఓ వ్యక్తి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు
- వివరాలను వెల్లడించిన తాండూరు డి.ఎస్.పి



**తాండూరు డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలో ఓ వ్యక్తి అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో అప్రమత్తం అయిన పట్టణ పోలీసులు గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తాండూర్ డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రోజు నమ్మదగిన సమాచారం మేరకు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ అంబరయ్య, పోలీస్ సిబ్బందితో కలిసి తాండూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో హైదరాబాదు మలక్ పేటకు చెందిన మహమ్మద్ షకిల్ పాషా తండ్రి కాజా మొహినోదీన్ వృత్తి కూరగాయల వ్యాపారము చేసే వ్యక్తి ప్రస్తుతం తాండూరు పట్టణం సీతారం పేట్ పటేల్ బగీచ, ప్రాంతంలో అదుపులో తీసుకొని విచారించగా అట్టి వ్యక్తి వద్ద నుండి 1800 వందల గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు. ఇట్టి గంజాయిని నేరస్థుడు కర్ణాటక రాష్ట్రం బీదర్ పట్టణంలోని ఇరాని గల్లిలో కొనుగోలు చేసి ఇక్కడి ప్రాంతంలో విక్రయించడం కోసం తీసుకొచ్చినట్లు పోలీస్ ల విచారణలో తెలిసిందన్నారు. ఇట్టి గంజాయి విలువ సుమారు రూ 52 వేల వరకు ఉంటుందని చెప్పారు. నిందితుని పైన ఎన్ డి పి ఎస్ చట్ట ప్రకారం కేసు నమోదు చేసి చేసి రిమాండ్ తరలించిన్నట్లు చెప్పారు.

## బెన్నూరులో అస్తవ్యస్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రం





**యాలాల్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** యాలాల మండల పరిధిలోని బెన్నూరు ధాన్యం కొనుగోలు కేంద్రం అస్తవ్యస్తంగా తయారైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి నెల దాటిన ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలున్న వాటిని తూకం వేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సక్రమంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు వచ్చే విధంగా చూసేవారని, ప్రస్తుతం ఏకలవ్య ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఈ కొనుగోలు కేంద్రం అస్తవ్యస్తంగా తయారైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నత అధికారుల స్పందించి రైతులకు న్యాయం చేయాలని బెన్నూరు గ్రామ రైతులు కోరుతున్నారు

## సూరారం ఎక్స్ రోడ్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు వేగవంతం చేయాలి

- ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించాలి

: ప్రజావాణిలో గాజురామారం వాసుల ఫిర్యాదు




**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి) :** ప్రజావాణిలో గాజురామారం, సర్కిల్, కమిషనర్ కు, ఫిర్యాదు సూరారం ఎక్స్ రోడ్లో నత్త నడకన నడుస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిసి త్వరగా పూర్తి చేయాలని అక్కడున్న రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తొలగించే విధంగా ఫారెస్ట్ అధికారులతో మాట్లాడాలని విన్నవించడం జరిగింది. దీనితో కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ జామ్ అవడం ప్రజలకు ఉద్యోగస్తులకు విద్యార్థులకు తీవ్ర ఆలస్యమవుతుందని తెలియపరచడం జరిగింది, మరియు సర్కిల్ పరిధిలో నాణ్యతలేని ప్లాస్టిక్, ఇస్తరాకులు విచ్చలవిడి గా,వాడడం వల్ల గోమాత, జలమాత,భూమాత, సర్వనాశనమయ్యే ప్రమాదం ఉంది కావున ఫంక్షన్ హాల్ వాళ్లకు హోటల్స్ లకు, రై తు బజార్ వారికి,వచ్చే నెలలో జాతర్లలో మీరు ముందుగా నోటీసులు ఇవ్వాలని గుడిలో ప్లాస్టిక్, కవర్లు, ఇస్తార్లు, వాడరాదనీ ఆ యొక్క కమిటీ అధ్యక్షులకు, కార్యదర్శులకు, ఎండోమెట్, వారికి తెలియపరచాలని కోరడమైనది,ఈ కార్యక్రమంలో, మన్నే పోచయ్య, పర్యవరణన, సామాజిక, నాయకులు కె,రవెందర్ ముదిరాజ్, అనిల్, రాజు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

**- కోరుట్లలో ఇసుక మాఫియాకు రెవెన్యూ శాఖ హెచ్చరిక**

**- పట్టుబడ్డ 4 లారీలు, 10 ట్రాక్టర్లు**

కోరుట్ల, డిసెంబర్ 29 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణంలో అక్రమ ఇసుక రవాణాపై రెవెన్యూ శాఖ ఉక్కుపాదం మోపింది. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఇసుక మాఫియాకు ఇకపై కఠిన చర్యలు తప్పవని కోరుట్ల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్ గట్టి హెచ్చరిక జారీ చేశారు.ఎమ్మార్వో కృష్D చైతన్య ఆదేశాల మేరకు రెవెన్యూ



ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు లారీలు, పది ట్రాక్టర్లను అధికారులు పట్టుకున్నారు. పట్టుబడిన వాహనాలను తక్షణమే సీజ్ చేసి కోరుట్ల బస్ డిపోలో నిలిపివేశారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకం, రవాణా చేయడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఎమ్మార్వో కృష్D చైతన్య పేర్కొన్నారు. అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా భూగర్భజలాలు వేగంగా తగ్గిపోతున్నాయని, పర్యావరణ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తే భారీ జరిమానాలు, తప్పవని స్పష్టం చేశారు.ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్టు గుర్తిస్తే వెంటనే రెవెన్యూ శాఖకు సమాచారం అందించాలని ఎమ్మార్వో కృష్D చైతన్య ప్రజలను కోరారు. భవిష్యత్తులో కూడా అక్రమ ఇసుక రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ఇసుక మాఫియాపై ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో గ్రామ పాలన అధికారి రత్నాకర్, రాకేష్ లు పాల్గొన్నారుు.

## వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

**252 జీవో రద్దు చేయాలి.**

**ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్.**

మేడిపల్లి డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి )
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 252 జి.వో వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని, ఈ జి.వోను తక్షణమే సవరించి పాత విధానాన్ని అమలు చేయాలని ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. రెండు సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీకి




రూపొందించిన 252 జి.వో చిన్న, మధ్య తరగతి పత్రికల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులను పూర్తిగా నిరాశకు గురి చేస్తోందని సంఘ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జి.వో అమలులోకి వస్తే గతంతో పోలిస్తే అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య గణనీయంగా తగ్గి, వందలాది మంది జర్నలిస్టులు అర్హత కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ విషయమై మేడిపల్లి తహసిల్దార్ వినతిపత్రం సమర్పించిన సంఘ నాయకులు, పత్రిక రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. జర్నలిస్టుల జీవన భద్రత, వృత్తి గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి 252 జి.వోను సవరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏదులాపురం దయాకర్, ఉపాధ్యక్షులు, ఆంజనేయులు, ప్రవీణ్ రావు , కార్యదర్శి ప్రేమాకుమార్, రహీం, కోశాధికారి అశోక్, ప్రెస్ క్లబ్ సభ్యులు లక్ష్మీపతి, వజ్ర లింగం, రమేష్, రఫీ, అనిల్, చిరంజీవి, గంగా నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- మేడిపల్లి SI శ్రీధర్ రెడ్డి

మేడిపల్లి డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి )
మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలకు ముందుగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు. న్యూ ఇయర్ వేడుకలు ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు..




ముఖ్యంగా యువత తాగి వాహనాలు నడపడం, రోడ్ల మీద విచ్చలవిడిగా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పేరుతో గొడవలు చేయరాదు. అర్ధరాత్రి పోలీసు వారి ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేస్తున్నం. ముఖ్యమైన ప్రాంతాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించబోతున్నం . కాబట్టి ప్రజలు ముఖ్యంగా యువత పోలీస్ వారికి సహకరించాలి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై, తాగి వాహనాలు నడిపే వారిపై,చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఓసిలకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

**జనవరి 11 న జరిగే ఓసి ల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి**

**ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**

**ఓసిలకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి చీటీ శిరీష రావు**

జగిత్యాల టౌన్ ,డిసెంబర్29, ప్రజాజ్యోతి
ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి ఐకాస నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 2026 జనవరి 11న వరంగల్ లోలక్ష మందితో నిర్వహించ తలపెట్టిన ఓసి ల సింహగర్జన సభ ఏర్పాట్లపై2025 డిసెంబర్29 సోమవారం రోజున జగిత్యాల లోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జగిత్యాల జిల్లా స్థాయి ఓసి ఐకాస నాయకుల సన్నాహక సమావేశం లో రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓసి సామాజిక సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావుతో పాటు ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి, చీటి శిరీష రావు,ఐకాస నాయకులు అయిల్నేని సాగర్ రావు, మహంకాళి రాజన్న, సిరిసిల్ల శ్రీనివాస్,పుల్లూరి సత్యనారాయణ, సిరిసిల్ల రాజేందర్ శర్మ, చీటి శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈడబ్లూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని 5 ఏళ్ల కాలపరిమితి కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. తదుపరి చీటీ శిరీష రావు మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈడబ్లూఎస్ వారికి కేటాయించిన మిగిలి పోయిన బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింహగర్జన భారీ బహిరంగ సభకు ఓసి లంతా రాజకీయాల కతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపు నిచ్చారు. ఈ



ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుంచి 70 మార్కులకు తగ్గించాలని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. తమ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్ళేందు కోసం 2026 జనవరి 11 న సాయంత్రం 3 గంటలకు హన్మకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో లక్ష మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఓసి ల సందర్భంగా సింహగర్జన బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ఐకాస నాయకులు ఆవిష్కరించారు.సమావేశంలో నాయకులు మోతే ఉమాపతి శర్మ, వెంకటేశ్వర్ రావు, చీటి సంతోష్ రావు ,దేవరశెట్టి జనార్ధన్, బద్దం నారాయణ రెడ్డి, మందల గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి,నాగిశెట్టి అపరD, అయిల్నేని స్వప్న, పురుషోత్తం రావు, సందీప్ రావు, సిరిసిల్ల వేణుగోపాల్,చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చొప్పదండి ,డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):
చొప్పదండి పట్టణ కేంద్రానికి చెందిన పెద్దెల్లి సుధీర్ అనే వ్యక్తి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో మరణించారు. కాగా శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య గౌడ్ ,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ ,మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ , ఎండి. చాంద్ పాషా, కళ్యాణపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నఓదాలలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

మంథని, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):
మంథని మండలం చిన్నఓదాల గ్రామంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ




వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సోమవారం ఆయన చిత్రపటానికి గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. చిన్నఓదాల బస్టాండ్ నుండి మానేరు వరకు కోటి రూపాయలు నిధులు మంజూరు చేయించినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామ ప్రజల తరపున గ్రామపంచాయతీ పాలక వర్గం తరపున సర్పంచ్ నాగుల శారద రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం సర్పంచిగా గెలిచిన వెంటనే చిన్న ఓదాల బస్టాండ్ నుండి మల్లారం వెళ్లే మానేరు వరకు మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు చిన్నఓదాల గ్రామ ప్రజలు, పాలకవర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పాలబిషేకం చేశామని సర్పంచ్ నాగుల శారద రాజయ్య అన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## పత్రి ఆంజనేయులు కు యూనివర్సల్ అకల్ట్ సైన్స్ అవార్డు

మంథని, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):
ప్రముఖ జ్యోతిష్యుడు పత్రి ఆంజనేయులు కు యూనిఎర్త్ ఫౌండేషన్, గ్లోబ్ ఈగల్ యూనివర్సిటీ యుఎస్ఏ నుంచి యూనివర్సల్ అకల్ట్ సైన్స్ అవార్డు లభించింది. జబల్ పూర్ (ఎంపీ)లో ఈ అవార్డు ను గ్లోబ్ ఈగల్ యూనివర్సిటీ ఇండియా బ్రాండ్ అంబాసిడర్ డా. కేతన్ పరసరి, డా. మహేశచంద్ర భరద్వాజ్ చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే ఆలోని మహారాజ్ సేవ సంస్తాన్ నుండి జ్యోతిష్య మార్తాండా బిరుదును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు యూనిఎర్త్ ఫౌండేషన్, గ్లోబ్ ఈగల్ యూనివర్సిటీ యుఎస్ఏకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కిట కిట లాడుతున్న వేములవాడ

**మేడారం జాతర భక్తులు.**



వేములవాడ డిసెంబర్, 29: ప్రజాజ్యోతి.
సోమవారం రోజున మేడారం జాతర సందర్భంగా రాజన్న మొక్కలు చెల్లించు కోవడం అనవయాతి, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సామ్మక్క, సరళమ్మాజాతర కు, వెళ్లే ముందు, దర్శించుకొనడానికి ముందు వేములవాడ రాజన్న, బీమన్న, దర్శనం చేసుకొని బద్దిపోచమ్మ బోనం తీయడం ఒకరోజు వేములవాడలో నిద్ర చేయడం తరాతరాలు గా వస్తున్న ఆచారం. అప్రకారం గానే ఈ సంవత్సరం కూడ భక్తులు రాజన్న దర్శనం కు వస్తున్నారు. గుడి అభివృద్ధి జరుతున్నప్పటి భక్తులు రావడం, పెరిగింది. తప్ప తగ్గలేదు, ఎన్నో పుకార్లు చికార్లు చేసిన రాజన్న శోభపెరిగింది. ఈ సోమవారంరోజు మునుపటి కన్నా ఎక్కువ రావడం వల్లవేములవాడ జనసముద్రంఅయ్యింది. భక్తులు రాకకు తగ్గట్టు స్థానిక ఎమ్మెల్యే ఆది. శ్రీనివాస్ రోజు ఆలయ అధికారులు తో సమానవ్యం చేసుకుంటూ భక్తులు కు అన్ని సౌకర్యాలు కలిపిస్తున్నారు. దింతో భక్తులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## బీమా పథకాలతో ప్రతీ కుటుంబానికి ధీమా

**కెడిసిసి బ్యాంక్ మేనేజర్ దుమ్మని లక్ష్మణ్**


మేడిపల్లి డిసెంబర్ 29( ప్రజా జ్యోతి )
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా పథకాలతో ప్రతీ కుటుంబానికి ధీమా లభిస్తుందని కెడిసిసి బ్యాంక్ మేడిపల్లి మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ అన్నారు. మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన తోపారపు గంగా నర్సయ్య గుండె పోటు తో మరణించగా , అతని పేరిట మంజూరైన రూ.2 లక్షల విలువ గల చెక్కును అతని భార్య లావణ్యకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ అందజేశారు.



సహకార బ్యాంకు యందు సేవింగ్ ఖాతా కలిగిన ప్రతీ ఒక్కరు ప్రధానమంత్రీ భీమా యోజన, జీవనజ్యోతి పథకాలకు ఇన్సూరెన్స్ తీసుకుంటే ఆ కుటుంబాలకు కష్టకాలంలో ఇన్సూరెన్స్ వల్ల ధీమా కలుగుతుందని అన్నారు. మా బ్యాంక్ యందు సేవింగ్ ఖాతా కలిగిన ప్రతీ ఒక్కరు తమ ఖాతాలో తగు బ్యాలన్స్ నిర్వహణ చేసుకోవాలని సూచించారు. కావున ప్రతీ ఒక్కరు ప్రధాన మంత్రి బీమా యోజన పథకానికి రూ.436, జీవనజ్యోతి పథకానికి రూ.20 చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.4 లక్షలు, సహజ మరణం చెందితే రూ.2 లక్షలు లభిస్తాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో. అసిస్టెంట్ మేనేజర్ రజిత, డి.ఇ అంజయ్య ,పాక్స్ సీఈఓ తొర్తి గోపి, సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసిన (ఐజేయు) అనుబంధ ప్రెస్ క్లబ్ సభ్యులు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 29,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలో2025 డిసెంబర్ 28 ఆదివారం రోజున నూతనగా ఎనికైనా టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు డిసెంబర్ 29 సోమవారం రోజున మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ని కలిశారు.నూతన అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం



నారాయణరెడ్డి గాజుల మహేశ్, కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీశ్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేశ్, వాసం రఘు,ఎండి సాబేర్, కట్కూరి సంతోశ్, దిండిగల శ్రీనివాస్ తదితరును మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలువగా, ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

## అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

చొప్పదండి, డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థి వి. శ్రీనివాస్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ఎన్. హరిప్రసాద్, ఎం. కుమారస్వామి ,జీ. రమణారెడ్డి ,బి. హరి ప్రసాద్ ,డి. రమేష్ ,వి.రమేష్, వి.మహేష్ ,డి. భాగ్యలక్ష్మి ,ఎం. సౌజన్య, డి. సత్యనారాయణ, జి. గణేష్ ,వీ. రవిచరణ్, కె. రాకేష్ తమ మిత్రుని జ్ఞాపకార్థం ఇంటర్ మొదటి సంవత్సరంలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సోమవారం నగదు ప్రోత్సాహకాలను పంపిణీ చేశారు. ఘర్షకుర్తి సాయి శ్రీజ 1116/-, ఎం.ఈశ్వర్ కు 700/- ,ఏ.సాత్విక్ రూ.500, వజహత్ పర్వీన్ రూ.500 ,వి. సౌమ్యకు రూ.500 ,వై.శ్రీనిధి కు రూ. 500 నగదు ప్రోత్సాహంతో పాటు ఫండమెంటల్ ఆఫ్ మ్యాథమెటిక్స్ బుక్స్ ని ప్రధానం చేశారు.



కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. శరత్చంద్ర ప్రకాష్, కళాశాల అధ్యాపకులు ఐలయ్య, శ్రీనివాస్, మనోహర్ స్వామి, శ్రీధర్, భరణి, సబితా రాణి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాస్ మిత్రబృందం తరఫున పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల విద్యాధికారి ఎన్. హరి ప్రసాద్ మాట్లాడుతూ మేమంతా ఈ కళాశాలలోనే చదువుకొని సమాజంలో మంచి స్థాయిలో పని చేస్తున్నామని, మీరంతా కూడా మంచి మార్కులతో ఉత్తీరDత చెంది జీవితంలో స్థిరపడాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ శరత్ మాట్లాడుతూ శ్రీనివాస్ మిత్రబృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లె దవాఖానకు ఫర్నిచర్ అందజేత

చొప్పదండి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):
చొప్పదండి మండలం రుక్మాపూర్ పల్లె దవాఖానకు బిజెపి జిల్లా నాయకులు దొంతిసారపు సంపత్ రూ. 5000 విలువ చేసే



ఫర్నిచర్ ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ తాను ఇటీవల అనారోగ్య కారణాల దృష్ట్యా దవాఖానకు వెళ్లానని, అక్కడ ఫర్నిచర్ సౌకర్యం లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు, పిల్ల తల్లులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోటగిరి శ్రీనివాస్, వార్డు సభ్యులు రాజకుమార్, బిజెపి నాయకులు తాటికొండ కుమార్, పోలే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేరవంచ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి ని సన్మానించిన రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం



కల్లూరు డిసెంబర్ 29 ప్రజా జ్యోతి కల్లూరు మండలం పేరవంచ నూతన సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన కీసర నిర్మల మోహన్ రెడ్డి దంపతులను, కీసర మోహన రెడ్డి సహచర కల్లూరు రిటైర్ ఉపాధ్యాయులు సోమవారం సర్పంచ్ స్వగృహంలో ఘనంగా సన్మానించారు. మరియు వ్యక్తిగతంగా కొండపల్లి జగన్నాధ రావు తన శిష్యులను ఘనంగా దృశ్యాలువాతో సత్కరించి ఆశీర్వచనములో దీవించారు. సర్పంచ్ పదవి సమయంలో నిత్యం, నీతి నియమాలతో కృషి చేయాలి అన్నారు. సర్పంచ్ అంటే గ్రామ పురోగతిలో బాధ్యులై ఉండాలి అని సూచించే విధంగా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని మళ్లీమళ్లీ ఇలాంటి సర్పంచ్ ప్రజ సేవకు కావాలని గ్రామ ప్రజలంతా ఆదరణతో కోరాలని మరి, మరి ఆశీర్వదించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్ ఉపాధ్యాయులు కృష్ణారావు, ఫ్రాంచెస్ మరియు గ్రామ పెద్దలు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుక్, పెన్, పెన్సిల్ లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక బుక్స్, పెన్స్, పెన్సిల్స్ లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ కు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయ డానికి వచ్చే అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రజలు బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

- డాక్టర్ శ్రీజ ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ లు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఐతన బోయిన ఉమ సింగరెడ్డి పాలెం రెవెన్యూ నందు సర్వే నెంబర్ 131,132, 132ఇ లలో తమకు ఉన్న భూమి రాజకీయ పలుకుబడితో కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని, బెదిరిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురంకు చెందిన నంద్యాల శ్రీనివాస రావు ప్రభుత్వ సీలింగ్ భూమి సర్వే నెంబర్ 101,104 లో గల 13 ఎకరాలను 13 మంది నిరుపే దలకు 1976-77 లో ఇందిరా గాంధీ ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందని, అట్టి భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారని,ప్రభుత్వం స్పందించి భూమిని స్వాధీనం చేసుకుని పట్టాదారులకు తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏఓకు వ్రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకో వాలని అన్నారు.వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సుబ్బమ్మ తన కుమారుడు 30 గుంటల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తన భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.తిరు మలాయపాలెం మండలం ఇస్లావత్ తండాకు చెందిన ఇస్లావత్ బుజ్జి తనకు సదరం సర్టిఫికెట్ లో వికలాంగత్వం తప్పుగా నమోదు కావడం వల్ల దివ్యాంగుల పెన్షన్ ఆగిపోయిందని తనకు సరైన సర్టిఫికెట్ జారీ చేసి దివ్యాంగుల పెన్షన్ వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు నూతన మున్సిపాలిటీ కమిషనర్ మేడూరి



కల్లూరు డిసెంబర్ 29 ప్రజా జ్యోతి కల్లూరు పట్టణ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా మేడూరి. రామచంద్ర రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. కూసుమంచి మండలం ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం కల్లూరు పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం మరియు పన్నుల వసూలు, పట్టణ అభివృద్ధికి ప్రత్యేకమైన అంశాలతో పట్టణ అభివృద్ధికి ముందుకు తీసుకు వెళ్ళుటకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలకు దృష్ట్యా సంసిద్ధంగా ప్రణాళిక రూపొందించుకోని వార్డులకు సంబంధించిన జోనల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు నియమించే పనిలో నిమగ్నమై పట్టణ పారిశుద్ధ్య ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తారని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ సిబ్బంది నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం విక్రయిస్తున్న చిల్లర కౌంటర్లపై అధికారుల దాడులు




ఇల్లందు, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి: ఇల్లందు పట్టణం, రొంపేడు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా పత్తి, ధాన్యం విక్రయిస్తున్న ప్రైవేట్ కౌంటర్లపై ఇల్లందు వ్యవసాయ మార్కెట్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఇరువురి వద్ద నుంచి రూ. 26800 మార్కెట్ ఫీజు తో పాటు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సులు తీసుకొని క్రయవిక్రయాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ 1 సెక్రటరీ సుచిత్ర, గ్రేడ్ 3 సెక్రటరీ నరేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ఉచిత చేప పిల్లల పంపిణీ



బూర్గంపహాడ్, డిసెంబర్29 (ప్రజా జ్యోతి):మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు మోరంపల్లి బంజర్ సర్పంచ్ బొర్రా సుభద్ర అన్నారు. సోమవారం మోరంపల్లి బంజర్ గ్రామ పరిధిలోని ఊర చెరువులో ఉప సర్పంచ్ పొక్కుల రవితో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉచిత చేప పిల్లల పథకం మత్స్య వృత్తిదా రులకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రోండా పుల్లారెడ్డి, నెల్లెల అప్పయ్య,బొర్రా శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన దిలీప్ తాళ్లూరి

- ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ తరపున పోటీ






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ (ఎఫ్.ఎల్.పి) తరపున తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న దిలీప్ తాళ్లూరి సోమవారం హైకోర్టు ప్రాంగణంలోని తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యాలయంలో తన నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన సీనియర్ న్యాయవాదులు, యువ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు సంఘీభావం తెలుపుతూ తమ మద్దతును ప్రకటించారు.నామినేషన్ దాఖలు అనంతరం జరిగిన సమావేశంలో దిలీప్ తాళ్లూరి మాట్లాడుతూ,న్యాయవా దుల సంక్షేమం, వృత్తి భద్రత, గౌరవ పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సిఆర్ పీసీ సెక్షన్ 41ఏ, బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 35(3) వంటి కీలక అంశాలపై అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థాయిలో తాను చేసిన కృషిని గుర్తు చేస్తూ, న్యాయవాదులు అనవసర వేధింపులకు గురికాకుండా చట్టపర మైన బలమైన రక్షణ అవసరమని అన్నారు.అదేవిధంగా న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య బీమా, సామాజిక భద్రతా పథకాలు, కుటుంబాలకు భరోసా కల్పించే సంక్షేమ చర్యలు అమలుకావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.న్యాయవాదు లపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ,వాటిని అరిక ట్టేందుకు కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావడానికి తాను నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.బార్ కౌన్సిల్ వేదికగా న్యాయవాదుల సమస్యలపై బలమైన స్వరం వినిపిస్తూ,పారదర్శకతతో కూడిన కార్యాచరణ చేపడతానని దిలీప్ తాళ్లూరి తెలిపారు. న్యాయవాదుల ఐక్యతతోనే హక్కుల పరిరక్షణ సాధ్యమని పేర్కొంటూ, బార్ కౌన్సిల్‌ను మరింత క్రియాశీలకమైన, స్పందనాత్మక సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఆపరేషన్ స్మైల్'-XII కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- అడిషనల్ డీజీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రాష్ట్ర వ్యాప్తంగా బాల కార్మికులు,తప్పిపోయిన పిల్లలను గుర్తించడం,అక్రమ రవాణా కు గురైన చిన్నారులను రక్షించి,వారికి పునరావాసం కల్పించేందుకు చేపడుతున్న 'ఆపరేషన్ స్మైల్'-XII కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐడీ అండ్ ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజీపీ చారు సిన్హా అన్నారు.2026 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించే పన్నెండోవ 'ఆపరే షన్ స్మైల్'కార్యక్రమంలో భాగంగా జిల్లాల పోలీసు, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం,కార్మిక,విద్య, ఆరోగ్య శాఖలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్,ఎన్జీవో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుండి అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ రామానుజం పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ డీజీ మాట్లాడుతూ బాలకార్మికులు,చిన్నారుల దుర్భర స్థితిలో ఉండే ప్రాంతాలను తెలుసుకొని వాటిని బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి చిన్నారులను విముక్తి కలిగించాల న్నారు.ప్రధానంగా రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, ట్రాఫిక్ కూడళ్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, టీస్టాళ్ళు, దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఆపరేషన్ స్మైల్‌లో చైల్డ్ ట్రాక్ పోర్టల్, ముఖ కవళిక లను గుర్తించే దర్పణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించడం ద్వారా సత్ఫలితాలనిచ్చిందని అన్నారు. అనేక మంది తప్పిపోయిన పిల్లలను దర్పణ్ అప్లికేషన్ సాయంతో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు. ఇతర రాష్ట్రాల చిన్నారుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు. పిల్లలను అక్రమంగా తరలించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారని అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో చిన్నారులను రక్షించేందుకు ఒక్కొక్క డివిజన్ లో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు ఏఎస్సై ఇద్దరు కానిస్టేబుళ్లు (మహిళా అధికారితో సహా)తో కూడిన ఐదుగురు సభ్యులతో కూడిన బృందాలు తనిఖీలు చేయనున్నట్లు అడిషనల్ డీసీపీ రామానుజం తెలిపారు.మైనర్లను ఇంటి పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని అన్నారు.

# చిల్లర కౌంటర్లపై అధికారుల కోరడ!

- లైసెన్స్ లు లేకుండానే చిల్లర కౌంటర్లు కొనసాగింపు?
- తనిఖీలు చేసి జరిమానాలు విధించిన మారని పంథా!
- అధికారులకు పరోక్ష బెదిరింపులు?
- మార్కెట్ యార్డుకు ఆర్థికంగా సహకరించని వైనం
- గతంలోనే మార్కెట్ ను బ్రతికించండని వ్యాపారులను కోరిన ఎమ్మెల్యే
- చిల్లర కౌంటర్ల వల్ల మార్కెట్ యార్డుకు భారీగానే నష్టం రానున్నదా!









ఇల్లందు, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి: సాధారణంగా ఏలాంటి వ్యాపారం చేసినా కానీ దానికి ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి. అంతేకాకుండా ఆ వ్యాపారం ద్వారా ప్రభుత్వానికి కొంత ఆర్థిక వనరులు సమకూరడం జరుగుతుంది. అనుమతులు లేకుండా దర్జాగా వ్యాపారం కొనసాగిస్తున్న చిల్లర కౌంటర్ల నిర్వాహకు లపై సంబంధింత వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధికారులు తనిఖీలు చేసి జరిమానాలు విధిస్తున్నా కానీ వారి వైఖరి మారడం లేదు. పైగా అధికారులకు ఫోన్లు చేసి పరోక్ష బెదిరింపు లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలానే కొనసాగితే విధుల పట్ల అంకిత భావంతో.. ఆ శాఖకు న్యాయం చేయాలని కష్టపడే అధికారులు, సిబ్బంది కొంత నిరుత్సాహపడే అవకాశం లేకపోలేదు.ఇల్లందు, టేకులపల్లి, కామేపల్లి, కారేపల్లి, గార్ల, బయ్యారం, ఆళ్లపల్లి, గుండాల మండలాలు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో ఉన్నాయి. ఈ మండలాలలో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ లోనే క్రయవిక్రయాలు జరపాల్సి ఉంటుంది. కానీ ఆయా మండలాలలోని లైసెన్సు కలిగిన వ్యాపారస్తులు కొంతమేర ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో క్రయవిక్ర యాలు జరుగుతున్నాయి. లైసెన్స్ ఉన్న వ్యాపారులు మార్కెట్ యార్డ్ కు ఆదాయం సమకూర్చేందుకు పూర్తిగా సహకరిస్తు న్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ యార్డు ద్వారా ఎలాంటి లైసెన్స్ లేకుండా రైతుల పంటలను క్రయవిక్రయాలు భారీగానే జరుగుతున్నాయనేది వాస్తవం. సంబంధిత మార్కెట్ యార్డు అధికారులు ఆయా మండలాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి వారిపై కోరడ జులిపిస్తున్నారు. ముఖ్యంగా చిల్లర కౌంటర్ల నిర్వహకులు లైసెన్సులు లేని వారు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని సూచించడం జరుగుతుంది. అధికారుల మాటలను బేఖాతర్ చేస్తూ ఎలాంటి లైసెన్సులు లేకుండా దర్జాగా వ్యాపారాలు కొనసాగించడం విశేషం. ఒకవేళ అధికారులు ఆయా చిల్లర కౌంటర్ల నిర్వహకుల వద్దకు వెళ్లి మీరు లైసెన్సు లేకుండా వ్యాపారం చేయవద్దని, ఇల్లీగల్ గా వ్యాపారం చేస్తున్నందుకు జరిమానా విధిస్తున్నామని నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. కానీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అనుమతులు లేని చిల్లర కౌంటర్ల నిర్వాహకులు ఒక్క అడుగు ముందుకు వేసి జరిమానాలు విధించిన అధికారులపై పరోక్ష బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇలా ప్రభుత్వ శాఖ అధికారులను ఇబ్బందులకు గురి చేయడం వల్ల తాము విధులు నిర్వహించలేమని, పైగా ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చే ఆదాయానికి గండి పడే అవకాశం లేకపోలేదని అధికారులు పేర్కొంటున్నారు. వానకాలం పంట కొనుగోళ్లు ప్రారంభమయ్యే సమయంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇల్లందు, వైరా, పినపాక ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, జిల్లా స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రదానంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వ్యాపారస్తులం దరూ సహకరిస్తేనే మార్కెట్ యార్డు ఆర్థికంగా బలోపేతం అవుతుందని, మార్కెట్ యార్డును బ్రతికించమని కోరడం జరిగింది. అయినా గాని కొందరు అనుమతులు లేకుండా చిల్లర కౌంటర్లను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి భారీగానే గండి కొడుతున్నట్లు సమాచారం.

### పరోక్ష బెదిరింపుల వెనుక మతలబేంటి?

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో విధులు నిర్వహించే అధికారుల పట్ల లైసెన్స్ లేని చిల్లర కౌంటర్ల నిర్వహకుల వైఖరి సరిగ్గా లేదనే ఆరోపణలు ఉన్నాయి. సోమవారం ఇల్లందు మార్కెట్ యార్డ్ అధికారులు లైసెన్స్ లేకుండా క్రయవిక్రయాలు జరుగుతుండడంతో తనిఖీలు నిర్వహించి జరిమానా విధించడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ సదరు లైసెన్స్ లేని చిల్లర కౌంటర్ నిర్వాహకుడు అధికారులపై పరోక్ష బెదిరింపు లకు పాల్పడుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. అసలు విధులను నిర్వహిస్తున్న అధికారుల పట్ల ఇలా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేస్తే చర్యలు:


సుచిత్ర, స్పెషల్ గ్రేడ్ 1 సెక్రటరీ, వ్యవసాయ మార్కెట్ యార్డు, ఇల్లందు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలో గల మండలాలలో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసే వారు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి. లైసెన్స్ లేకుండా క్రయవిక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. వ్యాపారులు మార్కెట్ యార్డ్ కు పూర్తిగా సహకరిస్తే ఆర్థిక వనరులు చేకూరే అవకాశముంది. వ్యాపారస్తులందరూ సహక రించాలి. లైసెన్సులు లేకుండా కౌంటర్లు ఏర్పాటు చేస్తే తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించడం పాటు కేసులు సైతం నమోదు చేస్తాం.

## చార్లెస్ విజయకుమార్ కు ఘన సన్మానం




ఇల్లందు టౌన్, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి: మేరీ సౌండ్స్ 30 ఏళ్ల జర్నీ వేడుకలను సోమవారం ఖమ్మంలోని కిరాణం, జాగిరి మర్చంట్ అసోసియే షన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. మేరీ సౌండ్స్ 30 ఏళ్ల ప్రస్థానంలో వారికి సహకరించిన సన్మాన కార్యక్రమంలో భాగంగా కొండా చార్లెస్ విజయకుమార్ ను నిర్వాహకులు శాలువా, పూలమాల, మెమెంటో తో సన్మానించారు. కొండా చార్లెస్ విజయకుమార్ సన్మానం చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## బాలినేనిని పరామర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి



కొత్తగూడెం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):రోడ్డు ప్రమాదంలో ఇటీవల తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావును సోమవారం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరుదయాకర్ రెడ్డి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య స్థితిగతులపై అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సైబర్ కేసుతో కోటి 95 లక్షల 75 వేల లూటీ

మొదటిపేజీ తరువాయి..

క్రమంలోనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆమె ఆశ్రయించింది. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి కేటుగాళ్ల ఆట కట్టించారు. ఈ కేసులో గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. డిసెంబర్ 13వ తేదీన డిజిటల్ అరెస్టుకు గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కేటుగాళ్ల కదలికలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే నిందితులు భావ్‌నగర్‌కు చెందిన సయ్యద్ సోయబ్, బెలీం అనాస్‌లను అరెస్ట్ చేశారు. ప్రభుత్వ అధికారులుగా నటించి మహిళను భయపెట్టారు మోసగాళ్లు. భర్తపై కేసు ఉందని అంటూ బెదిరింపులు, నకిలీ కాల్స్ చేశారు నేరస్తులు. కరెన్సీ వెరిఫికేషన్ పేరుతో డబ్బు బదిలీలు చేశారు. మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బు విత్‌డ్రా చేసుకున్నారు. ఆ తర్వాత దుబాయ్‌కు హవాలా మార్గంలో నగదు బదిలీ చేశారు. మొత్తం 22 సైబర్ కేసుల్లో నిందితులు ఇద్దరు బ్యాంక్ ఖాతాలు వాడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు సుమారుగా రూ.3.5 కోట్ల లావాదేవీలు చేసినట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. నిందితుల దగ్గరి నుంచి రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. అపరిచిత వ్యక్తులు పంపించే మెయిల్స్‌ను క్లిక్ చేయొద్దని కోరారు. అమాయకులను మోసగించే సైబర్ క్రిమినల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ క్రిమినల్స్ అధునాతన సాంకేతికతను ఉపయోగించి అమాయకులను మోసం చేస్తున్నారని.. వీటిపై జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

## ఉద్యోగుల గురించి మొసలి కన్నీరు

### హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ శ్రీధర్ బాబు
### బోగస్ ఏజెంట్ల మోసంలో పడవద్దు
### అసెంబ్లీలో మంత్రి పొన్నం సూచన

హైదరాబాద్,డిసెంబర్29(ప్రజాజ్యోతి): తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలపై మాజీ మంత్రి హరీశ్‌రావు శాసనసభలో చేసిన వ్యాఖ్యలను మంత్రి శ్రీధర్ బాబు తిప్పికొట్టారు. ఉద్యోగుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మొత్తం ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నట్లు హరీష్ పేర్కొన్నారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని కోరారు. పింఛన్ బకాయిలు రావట్లేదని 39 మంది విశ్రాంత ఉద్యోగులు మరణించారని హరీశ్‌రావు అన్నారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఉద్యోగుల గురించి హరీశ్‌రావు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. సభ్యుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ప్రవాసుల సమస్యలు వినేందుకు ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. గల్ఫ్ వెళ్లే కార్మికుల సమస్యలనూ పరిష్కరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా గల్ఫ్‌లో ఉన్న తెలంగాణ ప్రజల ఇబ్బందులను పలువురు సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా.. మంత్రి పొన్నం స్పందించారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో నైపుణ్యాలను బట్టి ఉపాధి అవకాశాలు వస్తున్నాయన్నారు. టామ్ కామ్ ద్వారా మాత్రమే విదేశాలకు వెళ్లాలని సూచించిన ఆయన.. ఇందులో శిక్షణ తీసుకొని ఇతర దేశాల్లో ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని నిరుద్యోగ యువతకు విజ్ఞప్తి చేశారు. నైపుణ్యం కలిగిన యువతకు గల్ఫ్‌తో పాటు ఇతర దేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టామ్‌కామ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గల్ఫ్ బాధితుల కోసం తెలంగాణలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఉంటే బావుంటుందని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సూచించారు. అక్కడ కార్మికులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. శాసనసభ జీరో అవర్‌లో ఆయన మాట్లాడారు. మన ఊరు-మన బడికి నిధులు రావడం లేదన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు నెరవేర్చలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. జీహెచ్‌ఎంసీ పునర్విభజనలో కొన్ని డివిజన్లలో ఓటర్ల శాతంలో హెచ్చుతగ్గులు ఉన్నాయని.. వాటిపై ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలన్నారు.

## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

హైదరాబాద్,డిసెంబర్ 29(ప్రజాజ్యోతి): ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరల్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లోకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి ఛైర్మన్ సీహెచ్.ప్రియాంక,దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్,అశోక్ కుమార్,శ్రీలక్ష్మి,పీ.జీ. విందా,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో యువ దర్శకులు, కళాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.



# పక్కదారి పడుతున్న ఆశ్రమ సరుకులు

### విద్యార్థుల పొట్ట కొడుతున్న వార్డెన్లు ప్రిన్సిపాల్ లు
### నిద్రావస్థలో అధికారులు
### రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న గ్రామస్తులు

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి): మారుమూల గ్రామీణ ప్రాంతా లతో పాటు అటవీ ప్రాంతాల లో అమాయకత్వంగా నివసి స్తున్న ఆదివాసి గిరిజనులతో పాటు ఇతర గిరిజనులను ఆర్థి కంగా, సామాజికంగా, విద్యాప రంగా అన్ని రకాలుగా అభివృ ద్ధి చేయాలని సంకల్పంతో కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడు తున్న అభివృద్ధి సంక్షేమ పథ కాలు అధికారుల నిర్లక్ష్యం అస మర్ధత వల్ల అవి నీరు గారి పో తున్నాయి. అంతేకాకుండా అ వి పెద్ద ఎత్తున పక్కదారి పడు తున్నాయి. ముఖ్యంగా ఆది వాసి గిరిజనుల పిల్లలను వి ద్యాపరంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీ ణ ప్రాంతాలలో ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలను నెలకొల్పింది.ఈ ఆశ్రమ పాఠశాలలో గిరిజన పి ల్లలు విద్యా పరంగా తీర్చిది ద్దేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసింది. భోజన సౌక ర్యంతో పాటు వసతి ని కూడా ఏర్పాటు చేసింది అంతేకాదు విద్య కూడా అక్కడే బోధించేం దుకు ఉపాధ్యాయులను కూ డా నియమించింది. 24 గంట లు వారితో గడిపేందుకు, సకల సౌకర్యాలు చూసేందుకు ప్రత్యే క సిబ్బందిని నియమించింది. అయితే అధికారుల నిర్లక్ష్యం, అసమర్ధత వల్ల అవి పూర్తిగా ఆశించిన ఫలితాలను ఇవ్వ లే కపోతున్నాయి. విద్యార్థుల కు కడుపునిండా భోజనంతో పా టు ఉ న్నత విద్యను అందిం చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చ ర్యలు తీసుకుంటుంది. అయి తే విద్యార్థులకు మంచి నీ బో ధించాల్సిన ఉ పాధ్యాయులు పక్కదారులు పడుతున్నారు. అంతేకాదు వారికి వసతిని ఏ ర్పాటు చేయడంతో పాటు భో జన సదుపాయాలు చూడా ల్సిన వార్డెన్ లు కూడా పక్క చూపులు చూస్తున్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభు త్వం విద్యార్థులకు మంచి పౌ ష్టిక ఆహారం అందించేందుకు మెనూ కూడా పెంచింది. మం చి మెనూ ను అందిస్తూ సరుకు లను సరఫరా చేస్తుంది. అయి తే వార్డెన్ లు ఉ పాధ్యాయులు మీలాకత్ అయి వాటిని పక్క దారి పట్టిస్తున్నారు. విలువైన సరుకులను బయట మార్కెట్ లో విక్ర యించుకుంటున్నారు. విద్యార్థుల పొట్టగొట్టి అంతో, ఇంతో విద్యార్థులకు అందజేసి మెనూ ప్రకారం ఏ మాత్రం అం దజేయకుండా మిగులు వాటు చేసుకుని బయట మార్కెట్ కు తరలించి జేబులు నింపుకుం టున్నారు. ప్రిన్సిపాల్, వార్డెన్లు మిలాకత్ అయి విచ్చలవిడిగా అవినీతి అక్రమాలకు పాల్పడు తున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించకుం డా భోజనానికి సంబంధించిన సరుకులను



బయట మార్కెట్లో విక్రయించుకుంటున్నారు. అం తేకాదు వారి ఇళ్లలో కూడా పి ల్లలకు అందించాల్సిన సరుకు లను వాడుకుంటూ పిల్లల పొ ట్ట కొడుతున్నారు. లక్షలాది రూపాయలు వేతనాలు పొం దుతున్న ప్రిన్సిపాల్ లు, వార్డే న్ లు ఇక పక్క చూపులు చూ స్తూ విద్యార్థుల పొట్టగొడుతూ సరుకులను బయట మార్కెట్లో విక్ర యించుకుంటున్నారు. ప్ర భుత్వ వేతనాలు పొందు తూ నే అక్రమంగా సంపాదించేందు కు వక్ర మార్గాలను ఎంచుకుం టున్నారు. తాజాగా ఇచ్చోడ మండలంలో ఓ వార్డెన్, ప్రిన్సి పాల్ లు సంయుక్తంగా పిల్లల పొట్టగొట్టి పిల్లలకు భోజన రూ పంలో పెట్టాల్సిన సరుకులను బయట మార్కెట్ లో తరలి స్తుండగా గ్రామస్తులు రెడ్డాండ్ గా పట్టుకున్నారు. సోమవారం ఇచ్చోడ మండలంలోని మేడి గూడ ఆశ్రమ పాఠశాలకు చెం దిన సరుకులను ఒక ఆటోలో బయట మార్కెట్ కు తరలి స్తుండగా కొందరు కాపుకాచి రెడ్ అండ్ గా పట్టుకొని అధి కారులకు అప్ప జెప్పేందుకు తీసుకుని వెల్తుండగా ఆ సరు కులను ఆటోలో తరలి స్తుండ గా పట్టుకుండగా వెంటనే వారి నుంచి తప్పించుకుని అగంత కుడు పారిపోయాడు. ఆ సరు కులతో పారి పోవడంతో ఒక్క సారిగా విద్యార్థుల తల్లిదండ్రు లు కంగుతిన్నారు. ఈ తతం ఘం గత కొంతకాలం నుంచి జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కొందరు ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకుపోయా రు. మేడిగూడ ఆశ్రమ పాఠశా లనుంచి పిల్లలకు మెనూ ప్రకా రం భోజనం అందించకుండా నిత్యావసర సరుకులను ప క్కదారి పట్టిస్తున్నారని ఇటీ వలే ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధి కారికి కూడా ఫిర్యాదులు వెళ్లాయి. అయినప్పటికీ వారి లో ఎలాంటి చలనం లేకపోవ డంతో



బరితెగించిన వార్డెన్, ప్రిన్సిపాల్ లు నిర్భయంగా ఆటోలో నిత్యవసర సరుకుల ను తరలిస్తుండగా నిత్యవసర సరుకులు ఒక్కసారిగా పట్టు పడడంతో కంగు తిన్నారు. అధికారులు అవ్వకయ్యారు. తమకు బ్రేక్ ఫాస్ట్ సరిగ్గా ఇవ్వ డంలేదని, భోజనం మెనూ ప్రకారం పెట్టడం లేదని విద్యా ర్థులు వాపోయారు. ఈ మేడి గూడా ఆశ్రమ పాఠశాలల్లో దా దాపు 500 మంది విద్యార్థినీ లు చదువుకుంటున్నారు. సి బ్బంది జరుపుతున్న అవినీతి, అక్రమాలు బయట పెడితే త మపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడతారనే భయంతో వి ద్యార్థినీలు ఇంతకాలం ఎవరికీ చెప్పు కోలేక పోయారు. తమ కు ప్రతిరోజు గుడ్లు వండి పెట్టా ల్సి ఉ ండగా ఎప్పుడో ఒకసారి గుడ్లు వండి పెడతారని విద్యా ర్థులు చెప్పుకొచ్చారు. దాదాపు 500 మంది పిల్లలు చదువు కుంటున్న ఈ పాఠశాల ల్లో ప్రతిరోజు 250 కేజీల బియ్యం పెట్టాల్సి ఉండగా కేవలం 50 నుంచి 100 కిలోలు బియ్యం మాత్రమే పెడుతూ సరిపెడు తున్నట్లు విద్యార్తినీలు తెలిపా రు. కందిపప్పు ప్రతిరోజు 10 కిలోలు పెసరపప్పు తొమ్మిది కిలోలు వండి ఇవ్వాల్సి ఉండగా కేవలం 3 నుంచి 4 కిలోలు చొప్పున మాత్రమే వండి పెడుతున్నారని పేర్కొ న్నారు. ఈ



వంటకాలకు ప్రతి రోజు 9 ఆయిల్ కిలో గ్రాముల ఆయిల్ వాడాల్సి ఉ ండగా కేవ లం 5 కిలోలు మాత్రమే ఉ పయోగిస్తున్నారు. గత నెల రోజుల నుంచి పిల్లలకు పాలు ఇవ్వాల్సి ఉ ండగా ఇవ్వడం లేదని అంతేకాకుండా ప్రతిరోజు పల్లి బెల్లం ఇవ్వాల్సి ఉండగా పల్లి పట్టీలు రాగులు తదితర సరుకులన్నీ ఏమాత్రం నేను ప్రకారం ఇవ్వకుండా నొక్కేస్తున్నారని విద్యార్థులు వాపోయారు అంతేకాకుండా వారానికోసారు ఇవ్వాల్సిన మాంస ఆహారం కూడా సక్రమంగా ఇవ్వడం లేదని 50 కిలోలు చికెన్ అందాల్సి ఉ ండగా కేవలం 20 నుంచి 30 కిలోలు మాత్రమే తెప్పించి వం ట చేసి పెడుతున్నారని, ప్రతి విద్యార్థికి 100 గ్రాములు ఇ వ్వాల్సి ఉండగా కనీసం 50 గ్రా ములు కూడా ఇవ్వడం లేదని విద్యార్థులు తెలిపారు. ఇలా ఆశ్రమ పాఠశాలల్లో మెనూ ప్ర కారం ఇవ్వకుండా సరుకుల ను నొక్కేస్తూ పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉ న్నాయి.

### విచారణ జరుపుతున్నాం

ఇచ్చోడ మండలం మేడిగూడ ఆశ్రమం పాఠశాల నుంచి సరుకులు అక్రమంగా తరలి వెళ్తుండగా గ్రామస్తులు కొందరు పట్టుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆటోలో తీసుకెళ్తూ ఉండగా పట్టుకుండగా ఆటో యజమా ని పారిపోయినట్లు గ్రామస్తులు తెలిపారని దానిపై విచారణ జ రుపుతున్నామని నిజమని తే లితే ఆ పాఠశాల వార్డెన్, ప్రిన్సి పాల్ పై చర్యలు తీసుకుంటా మని ఇచ్చోడ ఏటిడిఓ తెలిపా రు. ఈ పాఠశాలలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నట్లు ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదులు వెళ్లాయని దీనిపై విచారణ జరిపి ఇటీవలే ఉ న్నతాధికారులకు నివేదిక పంపించామని అయినప్పటికీ తాజాగా మరొకటి బయటకు వచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థుల ను విచారించి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని వారిపై ఉన్నతాధికారులు తప్పకుండా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

### వార్డెన్ ప్రిన్సిపల్ లను సస్పెండ్ చేయాలి

విద్యార్థుల పుట్టగొడుతూ సరు కులను బయట మార్కెట్ కు తరలిస్తున్న మేడిగూడ ఆశ్రమ పాఠశాల వార్డెన్, ప్రిన్సిపాల్ లను తక్షణమే సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆ పాఠశాల నుంచి ఒక ఆటో లో సరుకులను తరలిస్తుండగా తాము పట్టుకొని అధికారులకు అప్ప జెప్పడానికి వెళుతుండ గా ఆటో యజమాని సరుకుల తొ పారిపోయాడని వారు తెలి పారు. ఆదివాసి గిరిజన హ క్కుల పోరాట సమితి తు డుం దెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షుడు ఆత్రం మహేందర్, మేడిగూడ రాయి సెంటర్ సార్ మేడి పటే ల్ మడావి భీమ్ రావు, గ్రామ స్తుడు అరక శ్రీరాంలు మాట్లా డుతూ మేడి గూడ ఆశ్రమ పాఠశాల నుంచి గత కొంత కాలం నుండి సరుకులు అక్ర మంగా తరలిస్తున్నారని, వి ద్యార్థులకు సక్రమమైన మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని వారు పేర్కొన్నారు. తక్ష ణమే ఈ అక్రమ సంపాదనకు ఎగబడుతున్న మేడిగూడ ఆశ్ర మ పాఠశాల వార్డెన్, ప్రిన్సిపా ల్ లపై చర్యలు తీసుకోవాలని లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందో ళన చేపడుతామని హెచ్చరిం చారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

(25), ముల్కనూరుకు చెందిన కడియాల భావన (24) మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ ఎమ్మెస్ పూర్తిచేసి ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. మేఘన, భావన సహా మొత్తం 8 మంది స్నేహితులు రెండు కార్లలో కాలిఫోర్నియాలో టూర్‌కి బయల్దేరారు. ఈ క్రమంలో అలబామా హిల్స్ రోడ్డులో మలుపు వద్ద మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు లోయలో పడింది. దీంతో వారిద్దరూ మృతిచెందారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. యువతుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

మంత్రులు ఎదురుదాడికి సిద్ధం కావాలని సూచించారు. సభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ముఖ్యం అన్నారు. ప్రతిపక్షం అడిగే ప్రతీ అంశానికి సమాధానం ఇవ్వాలన్నారు. జనవరి 4 వరకు సభ జరిగే అవకాశం ఉందన్నారు. మరోవైపు స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం ప్రారంభమైంది. దీనికి మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ తరఫున హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, భాజపా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ హాజరయ్యారు. ఈ సమావేశంలో అసెంబ్లీ పని దినాలు, అజెండా ఖరారుపై చర్చించారు.




## అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌ల యత్నం

మొదటిపేజీ తరువాయి..

తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం వ్యక్తిగతంగా అప్పులు తెచ్చి రెండేళ్లు అవుతోంది.. ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు ఇప్పటి వరకు రాలేదని వాపోయారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. మా పెండింగ్ బిల్లులు చెల్లించి మా ప్రాణాలు కాపాడాలని ముఖ్యమంత్రికి వేడుకుంటున్నారు.



బిల్లులు చెల్లించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అన్యాయం.. గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనులకు డబ్బులు ఇవ్వకపోవడం వల్ల సర్పంచ్‌లుగా ఆర్థికంగా కుంగిపోయామని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని.. అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్న మమ్మల్ని ఆదుకోవాలని మాజీ సర్పంచ్‌లు డిమాండ్ చేశారు.

## తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం

### అధ్యక్షురాలిగా మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత

కరీంనగర్,డిసెంబర్29(ప్రజాజ్యోతి): తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాని ఆదివారం మండల సర్పంచుల ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా తాట్ల తిరుపతి, గౌరవ సలహాదారురాలిగా సురం స్వప్న మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మామిడి మమతా సతీష్, కనకం లక్ష్మి కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆవుదుర్తి రామకిషన్, కోశాధికారిగా గోదరి శోభారాణి రవి, కార్యదర్శిగా పిస్క సౌజన్య కృష్ణ కిషోర్, దుర్గం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇకపోతే పెద్దపల్లి మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలిగా తలారి స్వప్న-సాగర్ (అందుగులపల్లి) రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు ఫోరం కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గుమ్మడి సోని విజయ్ (రాగినేడు), ఉపాధ్యక్షులుగా గున్నాల రాములు (కనగర్తి), కేశవేని అశోక్ యాదవ్ (మూలసాల), గుర్రం శ్రీధర్ (మారేడుగొండ), వంగ అనిల్ (భోజన్నపేట), పాలేటి వెంకటేష్ యాదవ్ (గౌరెడ్డిపేట), ప్రధాన కార్యదర్శులుగా గాజుల ప్రవీణ్ కుమార్ (కాపులపల్లి), కొండ శ్రావణ్ కుమార్ (రంగాపూర్), సిలారపు శ్రీనివాస్ (కొత్తపల్లి), కార్యదర్శులుగా మిట్టపల్లి వెంకటేష్ (పెద్దబొంకూర్) సుద్దాల స్రవంతి వెంకటేష్ (అప్పన్నపేట), బీటి అశోక్ (కుర్మపల్లి), తొగరి రాజేశం (గుర్రాంపల్లి), సంయుక్త కార్యదర్శులుగా పర్స లక్ష్మి-శంకరయ్యయాదవ్ (పెద్దకల్వల), బోయిని ఓదెలు (గోపయ్య పల్లి), కోశాధికారిగా పంబాల రాజు యాదవ్ (బొంపల్లి), సహాయ కార్యదర్శిగా కలవేని అనూష (ముత్తారం), మడుపు జయలక్ష్మి (రాంపల్లి)ని ఎన్నుకున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967